మా కలం.. మీ గళం..

# మన గళం

దిన పత్రిక

RNI : APTEL/ 2017/74310

పబ్లిషర్స్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఎడిటర్ : నంద కిషోర్ సంపుటి : 08 సంచిక : 11 శనివారం 07 - 06 - 2025 పేజీలు: 8 వెల: 4

## డిఎస్‌సి పరీక్షలను పొరపాట్లకు తావు లేకుండా పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి



3లో..



### బెంగళూరు తొక్కిసలాట ఘటన..

## వెలుగులోకి దారుణాలు!

మన గళం, బెంగళూరు : రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు విజయోత్సవంలో చిన్నస్వామి స్టేడియం వద్ద చోటు చేసుకున్న తొక్కిసలాటలో 11 మంది మృత్యువాత పడిన సంగతి తెలిసిందే. మృతుల్లో ఒక్కొక్కరిది ఒక్కో కన్నీటి గాథ. వీరిలో తమిళనాడులోని తిరుప్పూర్ జిల్లా ఉడుమలైకు చెందిన వివేకానంద విద్యాలయ పాఠశాల కరస్పాండెంట్ కామాక్షి దేవి (28) కూడా ఉన్నారు. అవివాహిత అయిన కామాక్షి రాయల్ ఛాలెంజర్స్

2లో..

### భారత్‌లో మళ్లీ కరోనా వ్యాప్తి

## 5,300 యాక్టివ్ కేసులు

- రోజురోజుకు పెరుగుతున్న కరోనా వైరస్ కేసులు
- గడిచిన 24 గంటల్లో 498 కొత్త కొవిడ్ కేసులు నమోదు



మన గళం, ఇంటర్నెట్ డెస్క్: భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి ఆందోళనకరంగా మారుతోంది. కొంతకాలంగా తగ్గుముఖం పట్టిన మహమ్మారి, తిరిగి విజృంభిస్తుండటంతో ప్రజల్లో భయాందోళనలు వ్యక్తమవుతు న్నాయి. దేశవ్యాప్తంగా క్రియాశీల కేసుల సంఖ్య ఐదు వేల మార్కును దాటింది. కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ ఈ రోజు ఉదయం 8 గంటలకు విడుదల చేసిన తాజా సమాచారం ప్రకారం పలు కీలక వివరాలు వెల్లడయ్యాయి. గడిచిన 24

2లో..



### తొక్కిసలాటతో మాకేం

## సంబంధం లేదు

- ఆర్సీబీ, కర్ణాటక ప్రభుత్వానిదే బాధ్యత: కర్ణాటక క్రికెట్ బోర్డు
- ప్రభుత్వానిదే బాధ్యతన్న కేఎస్‌సీఏ, హైకోర్టులో పిటిషన్

మన గళం, బెంగళూరు : రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) ఐపీఎల్ విజయోత్సవ సంబరాల్లో భాగంగా చిన్నస్వామి స్టేడియం వెలుపల జరిగిన తొక్కిసలాట ఘటనకు సంబంధించి తమపై దాఖలైన ఎఫ్ఐఆర్‌ను సవాలు చేస్తూ

2లో..



### రాష్ట్రవ్యాప్తంగా డీఎస్సీ

## పరీక్షలు ప్రారంభం

- ఏపీలో నేటి నుంచి మెగా డీఎస్సీ 2025 పరీక్షలు షురూ
- మొత్తం 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి ఈ నియామక ప్రక్రియ
- నిమిషం ఆలస్యం అయినా కేంద్రాల్లోకి అనుమతి నిరాకరణ
- అభ్యర్థులకు ఎక్స్ వేదికగా సీఎం చంద్రబాబు ఆల్ ది బెస్ట్




మన గళం, అమరావతి : ఏపీలో లక్షలాది మంది నిరుద్యోగ ఉపాధ్యాయ అభ్యర్థులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న మెగా డీఎస్సీ 2025 పరీక్షలు శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమయ్యాయి. మొత్తం 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి ఈ నియామక ప్రక్రియ చేపట్టారు. ఈ పరీక్షలు కంప్యూటర్ ఆధారిత విధానంలో జరుగుతున్నాయి. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు పరీక్షలకు హాజరవుతున్న డీఎస్సీ అభ్యర్థులకు 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా ఆల్ ది బెస్ట్ చెప్పారు. ఈ మేరకు ఉపాధ్యాయ నియామక పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు శుభాకాంక్షలు!" అంటూ ఆయన ట్వీట్ చేశారు. ఇక, ఈ రోజు (జూన్ 6, 2025) ప్రారంభమైన ఈ పరీక్షలు ఈ నెల 30 తేదీ వరకు కొనసాగుతాయి. ఈ మెగా డీఎస్సీ కోసం రాష్ట్రవ్యాప్తంగా 137, ఇతర రాష్ట్రాల్లో 17 మొత్తం 154 పరీక్షా కేంద్రాల్లో ప్రతిరోజూ రెండు షిఫ్టులలో పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఉదయం షిఫ్ట

2లో..

### ఈడీ, ఏసీబీ విచారణ

## మరింత వేగవంతం



మన గళం, అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో సంచలనం సృష్టిస్తున్న మద్యం కుంభకోణం కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ వారం జరగాల్సి ఉన్న కోర్టు విచారణ మరోసారి వాయిదా పడింది. బెయిల్ ఇవ్వాలని నిందితులు దాఖలు చేసిన పిటిషన్లపై విజయవాడ కోర్టులో విచారణ జరిగింది. ఇరువర్గాల వాదనలు విన్న ధర్మాసనం

2లో..

## ఏఐ వర్సిటీ దిశగా కీలక అడుగులు

- ఏఐలో నైపుణ్య శిక్షణ కోసం 'ఎన్ విడియా'తో ఏపీ ప్రభుత్వం కీలక ఒప్పందం
- ఏఐలో ఏపీని అగ్రగామిగా నిలిపేందుకు మంత్రి నారా లోకేశ్ కృషి
- నేడు నారా లోకేశ్ సమక్షంలో కీలక ఒప్పందం



మన గళం, అమరావతి : దేశంలోనే ఏఐ ఆధారిత పరిశోధన, నవీన ఆవిష్కరణలు, నైపుణ్య అభివృద్ధిలో రాష్ట్రాన్ని అగ్రగామిగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్(ఏఐ) యూనివర్సిటీ ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా ఏఐలో యువతకు నైపుణ్య శిక్షణ సహా ఏఐ యూనివర్సిటీ ఏర్పాటుకు సహకరించేలా ప్రపంచ ప్రఖ్యాత ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్(ఏఐ) కంప్యూటింగ్ సంస్థ "ఎన్ విడియా'తో రాష్ట్ర ప్రభుత్వం కీలక ఒప్పందం కుదుర్చుకుంది. ఈ మేరకు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ సమక్షంలో ఉన్నత విద్య అధికారులు, ఎన్ విడియా ప్రతినిధులు అవగాహన ఒప్పందం చేసుకున్నారు. ఈ ఒప్పందం ద్వారా 10వేల మంది విద్యార్థులకు ఏఐలో నైపుణ్య శిక్షణ అందించనున్నారు. దీంతో పాటు 500 ఏఐ

2లో..



### శ్రీశైలం డ్యామ్

## భద్రమేనా?

మన గళం, అమరావతి : 45 ఏళ్ల కిందట కట్టిన శ్రీశైలం రిజర్వాయర్‌ను 30 ఏళ్లుగా ఒక సమస్య వేధిస్తోంది. ఇప్పుడది ముదిరి.. డ్యామ్ భద్రతనే సవాల్ చేస్తోంది. ఇదే భారీ గొయ్యి. శ్రీశైలం రిజర్వాయర్ ఫ్యూచర్‌ని సందేహాస్పదంగా మారుస్తోంది. వరుసబెట్టి నిపుణులు రావడం.. పరిశీలించడం.. నివేదికలివ్వడం.. వెళ్లడం. ఇప్పుడు సైంటిస్టుల వంతొచ్చింది. ఇంతకీ శ్రీశైలం డ్యామ్ భద్రమేనా? ప్లంజ్

2లో..



### బాలికపై సామూహిక

## అత్యాచారం

దళిత బాలికపై సామూహిక లైంగిక దాడి, గర్భవతి అయిన బాలిక

మన గళం, పుట్టపర్తి : తొమ్మిదో తరగతి చదువుతోన్న ఓ దళిత బాలికను పలువురు యువకులు మాయ మాటలతో మభ్యపెట్టారు. ఆ క్రమంలో ఆ బాలికపై వారు సామూహిక లైంగిక దాడి చేశారు. ఈ నేపథ్యంలో ఆ బాలిక గర్భవతి అయింది. అయితే ఆ బాలిక ఇటీవల కాలంలో తరచూ తీవ్ర అనారోగ్యానికి గురవుతోంది. దీంతో ఆమెను తల్లిదండ్రులు ఆసుపత్రికి తీసుకు వెళ్లారు. వైద్యులు ఆ బాలికకు వైద్య పరీక్షలు నిర్వహించి.. ఆమె గర్భవతి అని తెలిపారు. ప్రస్తుతం ఆ బాలికకు ఆరో నెల అని వైద్యులు వెల్లడించారు. దీంతో కుమార్తెను నిలదీయడంతో.. జరిగిన సంఘటనను తన తల్లిదండ్రులకు వివరించింది. అనంతరం వారు పోలీసులను ఆశ్రయించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ సంఘటన శ్రీసత్యసాయి

2లో..


# బెంగళూరు తొక్కిసలాట ఘటన.. వెలుగులోకి దారుణాలు!

బెంగళూరుకి వీరాభిమాని. ఆమె తల్లిదండ్రులకు ఏకైక కుమార్తె. బెంగళూరు రామమూర్తినగర్‌లో ఉంటూ అమెజాన్ ఇండియా కంపెనీలో పని చేస్తున్నారు. సంఘటన జరిగిన రోజున మధ్యాహ్నం 2.30 గంటలకు క్రికెటర్లను చూసేందుకు కామాక్షి కూడా వెళ్లింది. అయితే ఆ రోజు ఆఫీస్‌కి వెళ్లిన కామాక్షి క్రికెటర్లను చూసేందుకు మధ్యాహ్నం నుంచి సెలవు కోరి.. షిఫ్ట్ మధ్యలోనే స్టేడియంకి వెళ్లింది.

విరాట్ కోహ్లీ అభిమాని అయిన కామాక్షి ఆన్‌లైన్‌లో ఎంట్రీ పాస్‌లు అందుబాటులో లేనప్పటికీ చిన్నస్వామి స్టేడియంకి బయల్దేరి వెళ్లింది. స్టేడియంలోకి వెళ్లేందుకు పాస్ తీసుకోవాలనే తొందరలో తన ల్యాప్‌టాప్, బ్యాగ్‌ను కూడా డెస్క్‌లోనే వదిలేసింది. మెట్రోలో బయల్దేరిన కామాక్షి.. స్టేడియంకి వెళ్తున్నట్లు మెసేజ్ చేసింది. అదే ఆమె చివరి మెసేజ్. అయితే అనుకోకుండా స్టేడియంలో జరిగిన తొక్కిసలాటలో కిందపడిపోయి ప్రాణాలు విడిచింది. కామాక్షి మృతి చెందిన విషయం ఓ ఆసుపత్రి నుంచి కాల్ వచ్చిన తర్వాతే తమకు తెలిసిందని కొలిగ్ ఒకరు మీడియాకు తెలిపారు. దీంతో వెంటనే ఆస్పత్రికి చేరుకున్నామని అన్నారు. కామాక్షి మృతదేహం గురువారం మధ్యాహ్నం స్వస్థలం ఉడుమలైకు తీసుకొచ్చారు.

# భారత్‌లో మళ్లీ కరోనా వ్యాప్తి

**మొదటిపేజీ తరువాయి** గంటల వ్యవధిలో దేశవ్యాప్తంగా 498 కొత్త కరోనా కేసులు నమోదైనట్లు కేంద్ర ఆరోగ్య శాఖ తెలిపింది. నలుగురు వ్యక్తులు ఈ వైరస్ కారణంగా ప్రాణాలు కోల్పోయారు. దీంతో, దేశంలో ఇప్పటివరకు కొవిడ్ కారణంగా మరణించిన వారి మొత్తం సంఖ్య 55కు చేరింది. ప్రస్తుతం దేశంలో క్రియాశీల కేసుల సంఖ్య 5,364గా ఉన్నట్లు అధికారులు ధృవీకరించారు. కొత్తగా నమోదైన మరణాల్లో రెండు కేరళలో, పంజాబ్ మరియు కర్ణాటక రాష్ట్రాల్లో ఒక్కొక్కరు చొప్పున మరణించినట్లు ఆరోగ్య శాఖ నివేదిక పేర్కొంది. క్రియాశీల కేసుల విషయానికొస్తే, కేరళలో అత్యధికంగా 1,679 యాక్టివ్ కేసులు ఉన్నాయి. కేరళ తర్వాత గుజరాత్, పశ్చిమ బెంగాల్, ఢిల్లీ రాష్ట్రాలు అధిక సంఖ్యలో యాక్టివ్ కేసులతో తర్వాత స్థానాల్లో ఉన్నాయని అధికారులు వెల్లడించారు.



# తొక్కిసలాట ఘటనతో మాకేం సంబంధం లేదు

**మొదటిపేజీ తరువాయి** కర్ణాటక రాష్ట్ర క్రికెట్ సంఘం (కేఎస్‌సీఏ) శుక్రవారం హైకోర్టును ఆశ్రయించింది. ఈ పిటిషన్‌పై హైకోర్టు మధ్యాహ్నం 2:30 గంటలకు విచారణ చేపట్టింది. తమపై ఎఫ్ఐఆర్ నమోదు చేయడం అన్యాయమని, అసలు బాధ్యులను వదిలి తమను ఇరికించే ప్రయత్నం జరుగుతోందని కేఎస్‌సీఏ అధ్యక్షుడు రఘురామ్ భట్, కార్యదర్శి శంకర్, కోశాధికారి ఈఎస్ జైరామ్ తమ పిటిషన్‌లో పేర్కొన్నారు. విజయోత్సవ కార్యక్రమాన్ని కర్ణాటక ప్రభుత్వ ఆదేశాల మేరకే నిర్వహించినట్లు కేఎస్‌సీఏ తెలిపింది. "విజయాన్ని పురస్కరించుకుని వేడుకలు జరపాలని ప్రభుత్వమే పిలుపునిచ్చింది" అని పిటిషన్‌లో పేర్కొన్నారు. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్, పలువురు కేబినెట్ మంత్రులు, సీనియర్ అధికారులు, పోలీసు ఉన్నతాధికారుల సమక్షంలో విధానసౌధలో అభినందన కార్యక్రమం జరిగిందని గుర్తుచేశారు.

## ఈడీ, ఏసీబీ విచారణ

# మరింత వేగవంతం

తదుపరి విచారణను ఈ నెల 10వ తేదీకి వాయిదా వేసింది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ), అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) వంటి దర్యాప్తు సంస్థలు ఈ ప్రతిష్ఠాత్మక కేసులో తమ విచారణను ముమ్మరం చేసిన నేపథ్యంలో ఈ వాయిదా ప్రాధాన్యతను సంతరించుకుంది. ఇదిలాఉంటే... ఈ మద్యం కుంభకోణం దర్యాప్తులో మరిన్ని కీలక అంశాలు వెలుగుచూస్తున్నాయి. ఈ కేసులో రాజ్ కసిరెడ్డితో పాటు మాజీ సీఎం వైఎస్ జగన్ మాజీ కార్యదర్శి కె. ధనుంజయ రెడ్డి, అలాగే పి. కృష్ణ మోహన్ రెడ్డిలు ఆరోపణలు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. కాగా, ఇతర నిందితుల రిమాండ్ నివేదికలలో వీరి పేర్లు వెలుగులోకి రావడంతో, ధనుంజయ రెడ్డి, కృష్ణ మోహన్ రెడ్డిలతో పాటు భారతీ సిమెంట్స్ డైరెక్టర్ గోవిందప్ప ముందస్తు బెయిల్ కోరుతూ ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. అయితే, వారికి ఊరట లభించలేదు. హైకోర్టు వారి పిటిషన్లను తిరస్కరించింది.

**మొదటిపేజీ తరువాయి**




# బాలికపై సామూహిక అత్యాచారం

**మొదటిపేజీ తరువాయి** జిల్లాలోని రామగిరి మండల పరిధిలోని ఏడుగుర్రాలపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. ఈ ఘటనపై రామగిరి పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలను తల్లిదండ్రుల సమక్షంలో ఆ బాలికను పోలీసులు విచారించారు. ఆ బాలిక చెప్పిన సాక్ష్యాల ఆధారంగా ఆరుగురిని నిందితులుగా పోలీసులు గుర్తించారు. నిందితులంతా ఆ గ్రామ పరిసర ప్రాంతాలకు చెందిన వారేనని పోలీసులు వివరిస్తున్నారు. ఈ నేపథ్యంలో వారి కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. అయితే వారంతా ప్రస్తుతం పరారీలో ఉన్నట్లు తెలుస్తోంది. దాంతో నిందితుల తల్లిదండ్రులను పోలీస్ స్టేషన్‌కు పిలిపించి వారి ఆచూకీపై పోలీసులు ఆరా తీసినట్లు సమాచారం.

# రాష్ట్రవ్యాప్తంగా డీఎస్సీ పరీక్షలు ప్రారంభం

**మొదటిపేజీ తరువాయి** 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:00 గంటల వరకు, మధ్యాహ్నం షిఫ్ట్ 2:30 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు జరుగుతుందని అధికారులు తెలిపారు. పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థుల కోసం అధికారులు కఠినమైన మార్గదర్శకాలను జారీ చేశారు. నిమిషం ఆలస్యమైనా పరీక్షా కేంద్రంలోకి అనుమతించబోమని డీఎస్సీ కన్వీనర్ వెంకట కృష్ణారెడ్డి స్పష్టం చేశారు. అభ్యర్థులు సమయపాలన పాటించాలని, పరీక్షా నిబంధనలను ఖచ్చితంగా అనుసరించాలని ఆయన సూచించారు. కొంతమంది అభ్యర్థుల హాల్ టికెట్లపై ఫోటోలు లేని కారణంగా, అలాంటి వారు తమ వెంట రెండు తాజా పాస్‌పోర్ట్ సైజు ఫోటోలను తీసుకురావాలని అధికారులు తెలిపారు. అలాగే హాల్ టికెట్లలో ఏవైనా తప్పులు ఉంటే, అభ్యర్థులు తమ వెంట ఆధార్ కార్డు, పాన్ కార్డు లేదా ఓటర్ ఐడీ వంటి ప్రభుత్వ గుర్తింపు కార్డులను తప్పనిసరిగా తీసుకురావాలని సూచించారు.



# ఏఐ వర్సిటీ దిశగా కీలక అడుగులు

**మొదటిపేజీ తరువాయి** ఆధారిత స్టార్టప్ ల అభివృద్ధికి మద్దతు ఇవ్వనున్నారు. గతేడాది అక్టోబర్ లో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్.. ఎన్ విడియా సీఈవో జెన్సన్ హువాంగ్ తో ముంబైలో సమావేశం అయ్యారు. అమరావతిలో ఏర్పాటుచేయబోయే ఏఐ యూనివర్సిటీకి సహకరించాల్సిందిగా కోరారు. ఇందుకు హువాంగ్ సానుకూలంగా స్పందించారు. ఈ నేపథ్యంలో ఎన్ విడియాతో ప్రభుత్వం కీలక ఒప్పందం కుదుర్చుకుంది.

**– ఆంధ్రప్రదేశ్ ను ఏఐ పరిశోధనల కేంద్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యం**

ఈ ప్రాజెక్టులో భాగంగా ప్రముఖ ప్రైవేట్ సంస్థల భాగస్వామ్యాలతో రాష్ట్రంలోని ఇంజనీరింగ్ కళాశాలల విద్యార్థులకు ఆధునిక ఏఐ నైపుణ్యాలను అందించనున్నారు. రాబోయే సంవత్సరాల్లో 10 వేల మంది విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం, 500 ఏఐ ఆధారిత స్టార్టప్‌ల అభివృద్ధికి మద్దతు ఇవ్వడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఏఐ యూనివర్శిటీకి అత్యాధునిక కంప్యూటింగ్ వనరులు, సాఫ్ట్‌వేర్ ప్లాట్‌ఫామ్ లు, హార్డ్‌వేర్ సామర్థ్యాలను అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. పరిశ్రమలు, ప్రభుత్వం, విద్యా రంగం మధ్య బలమైన భాగస్వామ్యానికి ఈ ఒప్పందం వేదికగా మారనుంది. విద్యార్థులకు ప్రాజెక్ట్‌లు, పరిశోధన, మార్కెట్ అవకాశాలు, మెంటార్‌షిప్ వంటి అనేక అవకాశాలను కల్పించనున్నారు. ముఖ్యంగా ఏఐ, స్టార్టప్‌ల అభివృద్ధికి ఇది బలమైన వేదికగా నిలవనుంది. ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అడ్వాన్స్డ్ ఏఐ రీసెర్చ్ హబ్‌గా తీర్చిదిద్దాలనే ప్రభుత్వ లక్ష్యానికి ఈ ఒప్పందం కీలకమైన ముందడుగు కానుంది.



ఈ కార్యక్రమంలో 'ఎన్ విడియా' సౌత్ ఏసియా ఎండీ విశాల్ దూపర్, స్ట్రాటజిక్ బిజినెస్ డైరెక్టర్ గణేశ్ మహబాల, ఏవీపీ ప్రైమస్ పార్ట్ నర్ సుమన్ కసానా, విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్, కాలేజియేట్ ఎడ్యుకేషన్ కమిషనర్ నారాయణ భరత్ గుప్తా, ఏపీఎస్ హెచ్ఈ ఛైర్మన్ ప్రొఫెసర్ కె.మధుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలం డ్యామ్ భద్రమేనా?

**మొదటిపేజీ తరువాయి** పూల్ సమస్యకు తెర పడే మార్గమెక్కడ..? అన్నదీ చర్చనీయాంశంగా మారింది.

శ్రీశైలం రిజర్వాయర్.. రాష్ట్రంలోనే అత్యంత కీలకమైన జలాశయాల్లో ఒకటి. లక్షలాది ఎకరాల సాగుకు ప్రధాన ఆధారమైన కీలకమైన ప్రాజెక్టును ఎన్నో ఏళ్లుగా వేధిస్తోంది ప్లంజ్ పూల్ సమస్య. దీంతో భవిష్యత్తులో డ్యామ్ భద్రతకే ప్రమాదం తప్పదన్న హెచ్చరికల నేపథ్యంలో యంత్రాంగం అప్రమత్తమైంది. గతంలో నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ చైర్మన్ నేతృత్వంలో స్పెషల్ టీమ్ వచ్చి శ్రీశైలం జలాశయాన్ని పరిశీలిస్తోంది. అత్యవసరంగా చేపట్టవలసిన పనులపై ప్రభుత్వానికి నివేదికలు సమర్పించింది. ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే జలాశయంపై దృష్టి సారించింది. ప్లంజ్ పూల్ సమస్యకు సంబంధించి సర్వే కోసం 14.7 కోట్ల రూపాయల నిధులు కూడా విడుదల చేసింది. ఇటు.. డ్యామ్ భద్రతపై ప్రత్యేక దృష్టి సారించిన ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ మేరకు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇటీవలే సెంట్రల్ డిజైనింగ్ ఆర్గనైజేషన్ జలాశయాన్ని సందర్శించి.. ప్రస్తుతం డ్యామ్ భద్రతకు ఎలాంటి ముప్పు లేదని భరోసా ఇచ్చింది. కానీ.. డ్యామ్ ముందు భాగంలో 12 సిలిండర్లు దెబ్బతిన్నట్టు గుర్తించి.. వాటిని రీప్లేస్‌మెంట్ కోసం ప్రయత్నాలు జరిగాయి.



ప్రస్తుతం పూణేకు చెందిన సెంట్రల్ వాటర్ పవర్ రీసెర్చ్ స్టేషన్ శాస్త్రవేత్తల బృందం సభ్యులు డ్యామ్‌ను పరిశీలిస్తున్నారు. ప్లంజ్ పూల్‌పై మ్యాథమెటికల్ సర్వే ద్వారా లోతును, వెడల్పును కొలుస్తున్నారు.

**– అసలేమిటీ ప్లంజ్ పూల్ ?**

అసలేమిటీ ప్లంజ్ పూల్? శ్రీశైలం డ్యామ్ ఉనికిని ఎందుకు సవాల్ చేస్తోంది..? భారీ వర్షాలు, వరదల కారణంగా శ్రీశైలం డ్యామ్ ముందు భాగంలో లోతైన గుంత పడింది. గేట్లు ఎత్తినప్పుడు నీటి ప్రవాహానికి అడ్డంగా భారీ గొయ్యి ఏర్పడి ప్రమాదకరంగా మారుతుంది. ఈ తరహా గొయ్యిని ఇరిగేషన్ భాషలో ప్లంజ్ పూల్ అని పిలుస్తారు. 45మీటర్ల లోతు.. 270 వెడల్పు.. 400 అడుగుల పొడవున విస్తరించింది. 1996లో వచ్చిన భారీ వరదలతో ఏర్పడిన గొయ్యి ఆ తర్వాత.. 2009 నాటి వరదలతో మరింత విస్తరించింది. 25 లక్షల క్యూసెక్కుల వరద రావడంతో శ్రీశైలం డ్యామ్ ఓవర్‌ఫ్లో అవ్వడం అప్పట్లో సంచలనమైంది. శ్రీశైలం డ్యామ్ గేట్ల ముందు ఏర్పడిన ఈ గొయ్యి పునాదుల వరకు విస్తరిస్తే.. డ్యామ్ కొట్టుకుపోయే ప్రమాదం ఉందన్నది నిపుణుల ఆందోళన. సీడబ్ల్యూసీ, నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ, వాటర్ మ్యాన్ ఆఫ్ ఇండియా, నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఓషనోగ్రఫీ సంస్థలు సైతం ఈ మేరకు రిపోర్టులిచ్చాయి.

శనివారం
07 - 06 - 2025

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

## డిఎస్‌సి పరీక్షలను పొరపాట్లకు తావు లేకుండా పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

– జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా

మన గళం కర్నూలు : డిఎస్‌సి పరీక్షలను పొరపాట్లకు తావు లేకుండా పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు.. రాష్ట్రవ్యాప్తంగా జూన్ 6 నుండి 30 వ తేదీ వరకు డిఎస్‌సి పరీక్షలు నిర్వహిస్తున్న నేపథ్యంలో, స్థానిక జి.పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాల లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు.. అక్కడ కల్పించిన వసతులను, పరీక్ష నిర్వహణను, బందోబస్తును పరిశీలించారు. అభ్యర్థులకు ఏమాత్రం ఇబ్బంది కలగకుండా అన్ని వసతులను కల్పించాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద కట్టుదిట్టంగా బందోబస్తును ఏర్పాటు చేయాలని కలెక్టర్ పోలీస్ అధికారులను ఆదేశించారు.. జిల్లాకు సంబంధించి మొత్తం 17 సెంటర్ లలో డిఎస్‌సి పరీక్షలు జరుగుతున్నాయని, మొత్తం 55 వేల 177 మంది అభ్యర్థులు ఈ పరీక్షలకు హాజరు అవుతున్నారని కలెక్టర్ తెలిపారు..



## ముస్లిం సోదర సోదరీమణులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెల్పిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



మన గళం కర్నూలు : ముస్లిం సోదర సోదరీమణులకు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా బక్రీద్ పండుగ శు భాకాంక్షలు తెలియచేశారు... దైవ ప్రవక్త ఇబ్రహీం మహెూన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ జరుపుకునే పండుగ బక్రీద్ పండుగ అని, ముస్లింలందరూ ఈ పండుగను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకుంటారని, ఈ సందర్భంగా అందరూ సుఖ సంతోషాలతో ఆనందంగా పండుగను జరుపుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. జీవితంలో ఎదురయ్యే ఎలాంటి సమస్యలకు వెరవకుండా దేవునిపై విశ్వాసాన్ని కలిగి, సన్మార్గంలో జీవనాన్ని సాగించాలనే గొప్ప సందేశాన్ని బక్రీద్ పండుగ చాటుతుందన్నారు.. ఈ సందర్భంగా అల్లాహ్ ఆశీస్సులు ప్రజలందరికీ ఎల్లప్పుడూ ఉండాలని కలెక్టర్ ఆకాక్షించారు.


## ముస్లిం సోదరులకు, వారి కుటుంబ సభ్యులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్

మన గళం కర్నూలు : బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లాలో ఉన్న ముస్లిం సోదరులకు,వారి కుటుంబ సభ్యులకు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి వర్యులు టీజీ భరత్ బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ముస్లింల ఆరాధ్య గ్రంథం దివ్య ఖురాన్ ప్రకారం సమాజంలో పేరుకుపోతున్న రుగ్మతల నుంచి మానవాళిని జాగృతపరుస్తూ సన్మార్గంలో నడిపించేందుకు అల్లాహ్ పంపిన ప్రవక్తల్లో ఒకరైన హజరత్ ఇబ్రహీం త్యాగనిరతికి ప్రతీకగా జరుపుకొనే పండగ బక్రీద్ అని, ఎంతో పవిత్రంగా జరుపుకునే బక్రీద్ పండుగ దాన గుణానికి, త్యాగానికి ప్రతీక అని వారు తెలిపారు. తమకు ఉన్న దాంట్లో నుంచే ఇతరులకు కొంత పంచిపెట్టడాన్ని మించిన దాతృత్వం మరొకటి లేదు అనే స్ఫూర్తిని బక్రీద్ పండుగ కలిగిస్తుందన్నారు..ముస్లింలు అతి పవిత్రంగా భావించే హజ్ యాత్ర కూడా ప్రారంభం అయ్యే ఈ శుభ దినాలలో ఆ భగవంతుడు అందరినీ చల్లగా చూడాలని మనసారా కోరుకుంటున్నాను అన్నారు. ముస్లిం సోదరులు అందరూ వారి కుటుంబ సభ్యులతో సంతోషంగా బక్రీద్ పండుగను జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు.



## జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ఛైర్మెన్ గా బాధ్యతలు స్వీకరించిన ఎదురూరు విష్ణువర్ధన్ రెడ్డి





మన గళం కర్నూలు : కర్నూలు జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ఛైర్మెన్ గా డీ. విష్ణువర్ధన్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. సహకార కేంద్ర బ్యాంకు లో నిర్వహించిన ఈ కార్యక్రమం లో తేదేపా జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి, ఎంపీ బస్తిపాటి నాగరాజు, ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి పాల్గొన్నారు. ఈసందర్భంగా బ్యాంకు చైర్మన్ విష్ణువర్దన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఐదో స్థానంలో ఉన్న కర్నూలు జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ను మొదటి స్థానంలోకి తీసుకుని వచ్చేందుకు తన వంతు కృషి తో పాటు సంస్థ ఉద్యోగులు కృషి చేయాలని కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ఆశీస్సులతో కర్నూలు జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతాయన్నారు. గతంలో ఆరాచక శక్తులు తనపై తప్పుడు కేసులు పెట్టారని అయినా ప్రజాభిమానంతో కోడుమూరు లో అత్యదిక మెజారిటీతో తెలుగు దేశం పార్టీ విజయం సాధించిందన్నారు

## ప్రభుత్వ ఆసుపత్రి నీ ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే కోట్ల

మన గళం డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి డోన్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీ సందర్భంగా ఆసుపత్రిలోని విభాగాలను పరిశీలించి అక్కడి వాస్తవ పరిస్థితులను స్వయంగా సమీక్షించారు. ఆసుపత్రిలో సేవల నాణ్యతపై వైద్యులతో సమీక్షా సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే సెల్ టవర్ సమస్య, అవసరమైన ఆపరేషన్ పరికరాల లభ్యత, వైద్యుల లభ్యత, శుభ్రత వంటి అంశాలపై ప్రాముఖ్యత చూపారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా మెరుగైన వైద్య సదుపాయాలు అందించాలన్నదే తన ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. తనిఖీలో గుర్తించిన లోపాలను సకాలంలో సరిచేయాలని సంబంధిత వైద్యాధికారులకు సూచించిన ఎమ్మెల్యే గారు అవసరమైన అభివృద్ధి పనులకు ప్రభుత్వ మద్దతు అందించేలా తాను కృషి చేస్తానని హామీ ఇచ్చారు.డోన్ ప్రజల ఆరోగ్య రక్షణకు ప్రభుత్వం తరఫున ఎలాంటి లోటు ఉండకుండా చూస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ, మున్సిపల్ కమిషనర్ ,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## ముస్లిం సోదరులకు, పోలీసు సిబ్బందికి బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెల్పిన జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్

మన గళం కర్నూలు : బక్రీద్ పండుగ సంధర్భంగా జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ముస్లిం సోదరులకు , పోలీసు సిబ్బందికి బక్రీద్ పండుగ శుభాకాంక్షలు శు క్రవారం తెలిపారు . బక్రీద్ పండుగ అందరి జీవితాల్లో ఆనందోత్సాహాలు నింపాలని, అల్లాహ్ అందరిని ఆశ్వీరదించాలని జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు. అలాగే పోలీసులు అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్ మళ్ళింపు, పోలీసు బందోబస్తు ఏర్పాట్ల పై పోలీసు అధికారులు గట్టి భద్రత చర్యలు చేపట్టాలని తెలియజేశారు.



## అందరూ మత సామరస్యాన్ని పాటించండి..సిఐ ప్రవీణ్ కుమార్

మన గళం బనగానపల్లె : హిందూ, ముస్లిం, ఇతర మతస్తులు అందరూ మత సామరస్యాన్ని పాటించాలి అని బనగానపల్లె పట్టణ సీఐ ప్రవీణ్ కుమార్ శుక్రవారం అన్నారు. బక్రీద్ సందర్భంగా బనగానపల్లి పోలీస్ స్టేషన్లో ముస్లిం మత పెద్దలతో, బక్రీద్ పండుగను సామరస్యంగా మంచి వాతావరణం లో జరుపుకోవాలని అందరికీ సూచించడం జరిగింది. బనగానపల్లి టౌన్ లో శాంతి భద్రతలను కాపాడాలని పోలీస్ శాఖ తరుపున అందరికీ సూచనలు సూచించిన అనంతరం ముస్లిం సోదరా, సోదరీమణులకు బక్రీద్ పండుగ శు భాకాంక్షలు తెలిపారు.



# భక్తి శ్రద్ధలతో బక్రీద్ పండుగ చేసుకోవాలి

**– జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**



మనగళం, కర్నూలు :ముస్లిం సోదర సోదరీమణులకు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియచేశారు. దైవ ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ జరుపుకునే పండుగ బక్రీద్ పండుగ అని, ముస్లింలందరూ ఈ పండుగను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకుంటారని, ఈ సందర్భంగా అందరూ సుఖ సంతోషాలతో ఆనందంగా పండుగను జరుపుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. జీవితంలో ఎదురయ్యే ఎలాంటి సమస్యలకు వెరవకుండా దేవునిపై విశ్వాసాన్ని కలిగి, సన్మార్గంలో జీవనాన్ని సాగించాలనే గొప్ప సందేశాన్ని బక్రీద్ పండుగ చాటుతుందన్నారు.. ఈ సందర్భంగా అల్లాహ్ ఆశీస్సులు ప్రజలందరికీ ఎల్లప్పుడూ ఉండాలని కలెక్టర్ ఆకాక్షించారు.

# 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరిని ఓటర్‌గా నమోదు చేసేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలి

**– కమిషనర్ యస్.రవీంద్ర బాబు**



మన గళం కర్నూలు : ఓటరు నమోదు కార్యక్రమం నిరంతర ప్రక్రియ అని, 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరిని ఓటర్‌గా నమోదు చేసేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలని కర్నూలు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు పేర్కొన్నారు. శుక్రవారం నగరపాలక కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో కమిషనర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ప్రతి పోలింగ్ స్టేషన్ కు బిఎల్ఓ ప్రభుత్వం తరపున ఉంటారని, రాజకీయ పార్టీల తరపున బిఎల్ఎ ద్వారా అర్హులైన వారితో దరఖాస్తు చేయించి ఓటర్‌గా నమోదు ను చేయించాలని తెలిపారు. ఆన్‌లైన్ ద్వారా ఎప్పుడైనా ఓటర్ నమోదు చేయించుకోవచ్చని ప్రతినిధులకు తెలియజేశారు. ఆన్ లైన్ ఓటర్ నమోదుకు సంబంధిత ఓటర్ ఫోన్ నెంబర్ కు వన్ టైం పాస్వర్డ్ వస్తుందని, దాని ద్వారా ఓటర్ నమోదు జరుగుతుందని తెలియజేశారు. ఫాం 6, 7, 8 నమోదుకు సైతం రాజకీయ పార్టీల ప్రతినిధులు దృష్టి ఉంచుకుని సహకరించాలని కమిషనర్ కోరారు. ప్రతి నెలా ఈ సమావేశం నిర్వహిస్తామని వెల్లడించారు. సమావేశంలో డిప్యూటీ తహశీల్దార్ డబ్ల్యూ.ధనుంజయ, సూపరింటెండెంట్ సుబ్బన్న, తదితరులు పాల్గొన్నారు.


# కార్పొరేట్, ప్రైవేట్ పుస్తకాల మాఫియాని అరికట్టాలి




మనగళం, కర్నూలు : నగరంలో పుస్తకాల పేరుతో కార్పొరేట్ విద్యాసంస్థలు వ్యాపారం చేస్తున్నా అధికారులు పట్టించుకోవడంలేదని ఎస్ఎఫ్ఐ కర్నూలు నగర కార్యదర్శి సాయి ఉదయ్ విమర్శించారు. కార్పొరేట్, ప్రైవేట్ అయినా శ్రీ చైతన్య, నారాయణ, శ్రీలక్ష్మి, మాంటేశ్వరి, భాష్యం విద్యాసంస్థల ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ కర్నూలు నగర కార్యదర్శి సాయి ఉదయ్ మాట్లాడుతూ నగరంలోని శ్రీ చైతన్య నారాయణ మాంటిస్సరి, భాష్యం, శ్రీలక్ష్మి విద్యా సంస్థలు తరగతులు ప్రారంభం కాకముందే పుస్తకాలు అమ్ముతున్నారని తెలిపారు. చదువు పేరుని అడ్డుపెట్టుకుని విద్యార్థులను, విద్యార్థుల తల్లిదండ్రుల పైన బారం మోపి వేల, లక్షల రూపాయలు దోచుకుంటున్నారని చెప్పారు. కర్నూలు నగరంలో పుస్తకాల పేరుతో కోట్ల రూపాయలు దోపిడీ చేస్తూ, అధికంగా ఫీజులు వసూలు చేయడం వల్ల ఎంతోమంది విద్యార్థుల తల్లిదండ్రులు కష్టాలు పడుతున్నారన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారులు ఏ మాత్రం వారిపై చర్యలు తీసుకోకపోవడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. కార్పొరేట్ విద్యాసంస్థల శక్తులకు, ప్రభుత్వ విద్యాశాఖ అధి కారులు కొమ్ము కాస్తున్నారని విమర్శించారు. జిల్లా విద్యాశాఖ అధికా రులు స్పందించి నగరం లోని అన్ని ప్రయివేట్, కార్పొరేట్ విద్యాసంస్థల దోపిడీని అరికట్టాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళనలో చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కర్నూలు నగర ఉపాధ్యక్షులు ఆర్యన్, అంజి, మల్లేష్, నగర సహాయ కార్యదర్శి పృథ్వి, నగర కమిటీ సభ్యులు యోగి, హర్ష తదితరులు పాల్గొన్నారు.

# పర్వతారోహకుడు సురేష్ కి ఆర్సెల్ మిట్టల్ కంపెనీ ఆర్థిక చేయూత

**– జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**



మనగళం, కర్నూలు :జూన్ 06:– మార్గదర్శి – బంగారు కుటుంబం పీ– 4 పాలసీ కింద పర్వతారోహకుడు సురేష్ కి ఆర్సెల్ మిట్టల్ కంపెనీ వారి ద్వారా రూ. 4 లక్షల ఆర్థిక సాయానికి సంబంధించిన చెక్ ను జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అందించారు. శుక్రవారం కర్నూలు జిల్లా గోనెగండ్ల మండలానికి చెందిన సురేష్ బాబు అనే పర్వతారోహకుడికి మార్గదర్శి – బంగారు కుటుంబం కింద ఆర్సెల్ మిట్టల్ కంపెనీ వారు అందించిన రూ.4 లక్షల చెక్కును జిల్లా కలెక్టర్ అందచేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పి 4 పాలసీ కింద రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శి – బంగారు కుటుంబం ద్వారా పేదలను ఆదుకునేందుకు చర్యలు తీసుకుంటోందన్నారు. ఇందులో భాగంగా పర్వతారోహకుడు జి. సురేష్ బాబు కు ఆర్సెల్ మిట్టల్ కంపెనీ ద్వారా ఆర్థిక సాయం అందించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ ఎస్టీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు రాజా మహేంద్రనాథ్, ఆర్సెల్ మిట్టల్ కంపెనీ ప్రతినిధులు లక్ష్మీకాంత్, శ్రీధర్, సి.పి.ఓ హిమ ప్రభాకర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ బస్తిపాటి నాగరాజు



మన గళం కర్నూలు : కర్నూలు జిల్లాలోని ముస్లిం సోదరులకు ఎం.పి బస్తిపాటి నాగరాజు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.. బక్రీద్ పండుగ భక్తి, త్యాగం , కరుణ , విశ్వాసం అనే గొప్ప గుణాలను ప్రజల్లో పెంపొందిస్తుందన్నారు.. పండుగను కుటుంబ సభ్యుల మధ్య ఆనందంగా జరుపుకోవాలన్న ఎం.పి, అల్లా ఆశీస్సులు ప్రజలందరి పై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు...

# ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలలో పని చేస్తున్న ఉపాధ్యాయులపై వేధింపులు ఆపాలి.

- **అడ్మిషన్ల పేరుతో ఉపాధ్యాయులతో సుదూర ప్రాంతాల్లో చేసే ప్రచారాన్ని అరికట్టాలి.**
- **అడ్మిషన్లు, ఫీజులు ఫుల్ – జీతాలు నిల్**
- **ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలలో పని చేస్తున్న ఉపాధ్యాయులకు ఉద్యోగ భద్రత కల్పించాలి.**
- **జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించి,చర్యలు తీసుకోవాలి.**
- **ఏఐఎస్ఎఫ్ – ఏఐవైఎఫ్ సంఘాల నాయకులు డిమాండ్.**




మన గళం కర్నూలు : ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలలో పని చేస్తున్న ఉపాధ్యాయులపై వేధింపులు ఆపి,వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసులు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్.షాబీర్ భాష,జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.శరత్ కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ జిల్లాలోని ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలైన నారాయణ,చైతన్య,భాష్యం,కేశవరెడ్డి తదితర పాఠశాలల యాజమాన్యాలు అందులో పని చేస్తున్న ఉపాధ్యాయులపై అడ్మిషన్ ల పేరుతో తీవ్రంగా వేధింపులకు గురిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.అడ్మిషన్లు చేపిస్తేనే ఉద్యోగం ఉంటుందని,లేకపోతే ఉపాధ్యాయుల యొక్క జీతాల్లో కోత పెట్టడం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.అడ్మిషన్ ల కోసం ఇతర సుదూర ప్రాంతాలకు ఉపాధ్యాయులను తీసుకెళ్లి, ప్రచారం నిర్వహించి, ఉపాధ్యాయులను ఒత్తిడికి గురిచేస్తున్నారని మండిపడ్డారు. అడ్మిషన్లు,ఫీజులు అధికంగా ఉన్నప్పటికీ కూడా,ఉపాధ్యాయులకు యాజమాన్యాలు అరకొరగా జీతాలు చెల్లిస్తూ, కేవలం 7 వేల నుండి 10 వేల రూపాయల జీతాలు మాత్రమే ఇస్తున్నారని యజమాన్యాలపై ధ్వజమెత్తారు. అంతేకాకుండా సంవత్సరాల తరబడి ఉపాధ్యాయులుగా యాజమాన్యాలకు బోధన అవసరం ఉన్నంతవరకు పని చేయించుకొని, ఆ తర్వాత ఇతర పాఠశాలలకు వెళ్లిపోండి, లేదా ఉద్యోగం మానుకోండి అంటూ, లేకపోతే మీ పనితనంలో లోపాలు ఉన్నాయంటూ జీతాలు తగ్గించి,వారి యొక్క స్థాయి ని తగ్గిస్తూ ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు మానసికంగా వేధించడం జరుగుతుందని అన్నారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి షాబీర్ భాష, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.శరత్ కుమార్ మాట్లాడుతూ బోధన చేయాల్సిన ఉపాధ్యాయుల చేత బుక్స్,పెన్నులు,షూ,టై,బెల్ట్ లు అమ్మించడం జరుగుతుందని అన్నారు.విద్యాసంస్థలలో బుక్స్ తదితర వస్తువులు ఎలాంటివి అమ్మకూడదని ప్రభుత్వ నిబంధనలు ఉన్నప్పటికీ కూడా వాటిని ఉల్లఘించి,నిబంధనలు వ్యతిరేకంగా విద్యాసంస్థలలోనే స్టాల్ లు ఏర్పాటు చేసి,అమ్ముతున్నారని అన్నారు.ప్రభుత్వ నిబంధనలు ఉల్లఘించి, అధిక ఫీజులను వసూళ్లు చేస్తూ,అడ్మిషన్ ముందు ఒక ఫీజు చెప్పి, అడ్మిషన్ అయ్యాక బుక్స్ మరియు ఇతర పేర్లతో యాజమాన్యాలు విద్యార్థుల నుంచి అధిక ఫీజులను వసూళ్ళ కు పాల్పడుతున్నారని అన్నారు.ఈ సమస్యలన్నింటినీ పరిష్కరించాల్సిన జిల్లా విద్యాశాఖ అధికారులు చూసి,చూడనట్లు మరియు తెలిసి,తెలియనట్లు వ్యవహరించడం జరుగుతుందని ఆరోపించారు.కావున తక్షణమే జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించి, ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థలలో పని చేస్తున్న ఉపాధ్యాయులపై యాజమాన్యాల వేధింపులు ఆపాలని,వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని, జీతాల చెల్లింపుల్లో సరైన జీతాలు ఇవ్వాలని, అధిక ఫీజులను అరికట్టాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యాసంస్థల ముందు పెద్ద ఎత్తున ప్రత్యక్ష ఆందోళనలకు సిద్ధంగా ఉన్నామని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్,ఏఐవైఎఫ్ నాయకులు చంటి,అఖిల్,కళాకార్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

శనివారం
07 - 06 - 2025

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# సంపాదకీయం

విధానాలతోనే పర్యావరణ విధ్వంసం

ఐక్యరాజ్యసమితి మానవతావాద చీఫ్ జారీ చేసిన తాజా హెచ్చరిక ప్రకారం 14,000 మంది పాలస్తీనా పిల్లలు ఆకలితో మరణం అంచున ఉన్నారు. దాదాపు 20 నెలలు అంతర్జాతీయంగా గుర్తించిన మారణహోమం భయానక దృశ్యాలు మన వైపు తిరిగి చూస్తున్నాయి. ఇది అభివృద్ధి చెందుతున్న నాగరికతను ప్రత్యక్షంగా నాశనం చేయడం, స్థానిక ప్రజలను బలవంతంగా స్థానభ్రంశం చేయడం, క్రూరమైన హత్యలకు మన తెరలను స్తబ్ధుగా చేసింది. నిస్పృహకు గురిచేసింది. శిథిలాల పర్వతంగా మారిన గాజా చిత్రాలు, విధ్వంసక చర్యలు మన ప్రపంచ భవిష్యత్తుకు ఎలాంటి అర్థాన్ని ఇస్తాయో చూపించే భయంకరమైన చిత్రం మాత్రమే.అంతర్జాతీయ సమాజంలో లేదా ప్రపంచ క్రమంలో కూడా ఈ పరిమాణంలో విధ్వంసం ఆపగల నైతిక దిక్సూచి ఉందనే అపోహను బద్దలు కొట్టింది. పాలస్తీనాలో జరుగుతున్నది ప్రపంచంలోని ఇతర ప్రాంతాలలో స్థానిక భూములు, సంస్కృతి, ఉనికిని బెదిరించే విధ్వంసం, స్థానభ్రంశం ధోరణులను పరిశీలిస్తే మన భవిష్యత్ సైతం ఆందోళనకరంగా కనిపిస్తుంది. స్థానిక ప్రజలు సంరక్షకులుగా ఉన్న పర్యావరణాన్ని నాశనం చేయడం, సహజ వనరులను దోచుకోవడం, విధ్వంసకర అభివృద్ధి ఎజెండా ద్వారా కార్పొరేట్ దోపిడీని మరింతగా చేయడం రెండూ ఒకదానితో ఒకటి ముడిపడి ఉన్నాయి. వాతావరణ మార్పుపై బోర్డు రూమ్ చర్చలు ప్రపంచ వేదికలపై కొనసాగుతున్నప్పటికీ, ఎయిర్ కండిషన్డ్ హాళ్ల వెలుపల ఎదురుచూస్తున్న ప్రపంచం తీవ్రమైన ప్రమాదంలో ఉంది. భారతదేశంలో మనం అక్షరాలా వేడిని ఎదుర్కొంటున్నాం. 76% మంది భారతీయులకు నివాసంగా ఉన్న 57% భారతీయ జిల్లాలు ప్రస్తుతం తీవ్రమైన వేడి పరిస్థితుల కారణంగా 'అధిక' నుండి 'చాలా ఎక్కువ' ప్రమాదంలో ఉన్నాయని కౌన్సిల్ ఆన్ ఎనర్జీ, ఎన్విరాన్‌మెంట్ అండ్ వాటర్ (సిఇఇడబ్ల్యు) తన తాజా అధ్యయనంలో నివేదించింది. పెరుగుతున్న ఉష్ణోగ్రతల కారణంగా వాతావరణ వ్యవస్థల్లో మార్పులు విపత్తుల ప్రమాదకరమైన పెరుగుదలకు భారతదేశం కేంద్రంగా ఉంది.2025 వాతావరణ ప్రమాద సూచికలో భారతదేశం 1993 నుండి 2022 వరకు తీవ్ర వాతావరణ సంఘటనల వల్ల తీవ్రంగా ప్రభావితమైన దేశాలలో 6వ స్థానంలో ఉంది. హిమాలయ ప్రాంతం బహుళ విపత్తులను చూసింది. భూకంపాలు, కొండచరియలు విరిగిపడటం, హిమానీనదాలు, వరదలు, భారీ వర్షపాతం సంఘటనలు పెద్ద ఎత్తున ఆస్తి, ప్రాణ నష్టానికి దారితీశాయి.

ఒడిశా వంటి రాష్ట్రాలు తరచుగా తుఫానుల బాధితులుగా మారుతున్నాయి. దీనివల్ల భారీ స్థానభ్రంశాలు సంభవిస్తున్నాయి. అనేక భారతీయ రాష్ట్రాలు కాలానుగుణ వరదల కారణంగా పెద్ద ఎత్తున వినాశనాన్ని ఎదుర్కొంటున్నాయి. 2012- 2022 మధ్య సిఇఇడబ్ల్యు విడుదల చేసిన 2024 నివేదిక ప్రకారం, భారతదేశంలో 55% తహసీళ్లలో వర్షపాతం పెరగడంతో, అస్తవ్యస్త వర్షపాతం నమోదైంది. గ్లోబల్ వార్మింగ్, మెరుగైన గ్రీన్‌హౌస్ ప్రభావం దృగ్విషయం, అనియంత్రిత గ్రీన్ హౌస్ వాయు (జిహెచ్‌జి) ఉద్గారాలకు కారణమని చెప్పవచ్చు. ఈ ఉద్గారాలు శిలాజ ఇంధనాల విచక్షణారహిత వినియోగం, నిర్మాణం, తయారీ, వెలికితీత కార్యకలాపాలు, స్థిరమైన అభివృద్ధి వంటి విధ్వంసక అభివృద్ధి కార్యకలాపాల ఫలితంగా ఉన్నాయి.అటవీ నిర్మూలన, కాలుష్యం, వ్యర్థాల ఉత్పత్తి కారణంగా పర్యావరణ విధ్వంసం కూడా ఉంది. మన దేశం గ్లోబల్ వార్మింగ్ అసమాన ప్రభావాన్ని ఎదుర్కొంటున్నప్పటికీ, దాని శిలాజ ఇంధన ఆధారిత కార్బన్ ఉద్గారాలు 2023లో అమెరికా, చైనా తర్వాత ప్రపంచంలో 3వ అత్యధికంగా ఉన్నాయి. ఉద్గారాలను తగ్గించడానికి బొగ్గు ఉత్పత్తిని మందగించడానికి బదులుగా, భారతదేశం బొగ్గు ఉత్పత్తి 2024-2025లో రికార్డు స్థాయిలో 1047 మెట్రిక్ టన్నుల వృద్ధిని నమోదు చేసింది. ఇది గత సంవత్సరం నుండి 4.99% వృద్ధిని సూచిస్తుంది. మైనింగ్ చట్ట సంస్కరణలు బొగ్గు కోసం ఈ ప్రోత్సాహానికి సహకరించాయి. ప్రైవేట్ మైనింగ్‌ను సులభతరం చేశాయి. అభివృద్ధి కార్యకలాపాల కోసం విపరీతంగా జరుగుతున్న అటవీ నిర్మూలన అటవీ విస్తీర్ణంలో నష్టానికి దారితీస్తుంది. కార్బన్ ఉద్గారాలను పెంచడానికి దోహదం చేస్తోంది. అభివృద్ధి కార్యకలాపాలను సులభతరం చేయడానికి, 'సులభతర వ్యాపారం' కోసం పర్యావరణం, అటవీ, సహజ వనరులను నియంత్రించే రక్షణ చట్టాలను క్రమపద్ధతిలో రద్దు చేశారు. ఇది అటవీ మళ్లింపు, సహజ వనరుల దోపిడీ, అనాలోచిత, అధిక ప్రభావ ప్రాజెక్టులకు నిర్మాణ అనుమతులను సులభతరం చేయడానికి అనుమతించింది. భూమి, పర్యావరణం, సహజ వనరులపై హక్కును రక్షించడానికి పర్యావరణ, భూమి, స్వదేశీ రక్షకులు, ఉద్యమాలు చేసిన సుదీర్ఘ పోరాటాల తర్వాత అమలులోకి వచ్చిన విధానం, చట్టపరమైన, సంస్థాగత ప్రక్రియలు తీవ్ర బలహీనతలను ఎదుర్కొన్నాయి. తప్పులను క్రమబద్ధీకరించడం ద్వారా హక్కుల అమలును కష్టతరం చేస్తున్నాయి. చట్టాన్ని మార్చినప్పుడు, ఉల్లంఘనలకు పరిష్కారాన్ని పొందే ప్రభావిత వర్గాల హక్కులను ఇది తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. ప్రాజెక్టులకు అనుమతుల మంజూరును నియంత్రించే ముఖ్యమైన చట్టాలు గణనీయంగా బలహీనపడ్డాయి, వాటిలో 100కు పైగా సవరణల ద్వారా 2006లో పర్యావరణ ప్రభావ అంచనా నోటిఫికేషన్ (ఇఐఎ), 100కు పైగా సవరణల ద్వారా విచ్ఛిన్నమైంది. 2019లో కోస్టల్ రెగ్యులేషన్ జోన్ నోటిఫికేషన్, 1980లో అటవీ సంరక్షణ చట్టానికి ఇటీవల చేసిన సవరణలు, అనేక ఇతర చట్టాలు ఉన్నాయి. దీని వలన ఈ చట్టాలలో చేర్చిన విలువైన హక్కులు, రక్షణలు కోల్పోయే పరిస్థితి ఏర్పడింది. పర్యావరణ అనుమతిని మంజూరు చేయడానికి ముందు కఠినమైన ఇఐఎ ప్రక్రియను అనుసరించకుండా ముందస్తు అనుమతి పొందకుండా అలా చేయడం చట్టవిరుద్ధం అయ్యే చోట, ప్రాజెక్టుల పర్యావరణ ప్రభావ అంచనాను మినహాయించడం, పరిమితులను మార్చడం ద్వారా, ఇప్పుడు కొన్ని ప్రాజెక్టులు కొనసాగడం సాధ్యమవుతుంది. చారిత్రకంగా, పర్యావరణపరంగా దుర్బలమైన, జీవవైవిధ్యం కలిగిన అటవీ ప్రాంతాలను రక్షించి, నివసించిన ఆదివాసీ వర్గాల వ్యక్తిగత, సమాజ హక్కులు 2006 అటవీ హక్కుల చట్టం, 1996 పంచాయతీల (షెడ్యూల్ ప్రాంతాలకు పొడిగింపు) చట్టాన్ని స్పష్టంగా ఉల్లంఘించడం, నీరుగార్చడం ద్వారా తిరస్కరిస్తున్నారు. మౌలిక సదుపాయాల అభివృద్ధి, విద్యుత్ మొదలైన వాటికి సంబంధించిన ప్రాజెక్టుల కోసం, స్థానిక, ప్రభావిత వర్గాల ఉచిత ముందస్తు సమాచార అనుమతి (ఎఫ్‌పిఐసి)ని నిర్ధారించడానికి ప్రజా సంప్రదింపులు, తప్పనిసరి ప్రక్రియలు తరచుగా దాటేస్తున్నారు..


## పిఎం శ్రీ స్కూల్స్ లో పెండింగ్ ఉన్న పనులు పూర్తి చేయండి జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



మన గళం నంద్యాల : సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో పిఎంశ్రీ స్కూల్స్ లో పెండింగ్ ఉన్న నిర్మాణాల పనులను జూన్ 12వ తేదిలోపు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సమగ్ర శిక్ష ఇంజనీర్లను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో పిఎంశ్రీ స్కూల్స్ (ప్రధాన మంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా) లో నిర్మిస్తున్న రసాయన ప్రయోగశాల, ప్లే గ్రౌండ్స్, కిచెన్ గార్డెన్స్, లైబ్రరీలపై పిఎంశ్రీ స్కూల్స్ ప్రధాన ఉపాధ్యాయులు, ఎఈలు, సెక్టోరల్ ఆఫీసర్లతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో సమగ్ర శిక్ష ఎపిసి ప్రేమాంత్ కుమార్, ఎస్ఎస్ఎ ఈఈ శ్రీనివాసులు, డిఈ నాగభూషణం రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ పిఎంశ్రీ స్కూల్స్ లో పెండింగ్ ఉన్న నిర్మాణ పనులను ఈ విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి జూన్ 12వ తేదిలోపు పూర్తి చేయాలని సమగ్ర శిక్ష ఇంజనీర్లను ఆదేశించారు. పాఠశాలల్లో పనులు పూర్తి అయిన నిర్మాణాలకు సంబంధించి సంబంధిత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు పనులు సంతృప్తికరంగా ఉన్నట్టు ధృవీకరించాలన్నారు. అలాగే పూర్తయిన నిర్మాణాలపై ఇంజనీర్లు నాణ్యతకు సంబంధించిన సర్టిఫికేట్ ఇవ్వడంతో పాటు సంబంధిత బిల్లులను ఎం బుక్ లో నమోదు చేసి అప్లోడ్ చేయడం ద్వారా నిధులు విడుదలవుతాయని కలెక్టర్ తెలిపారు. పాఠశాలలో విద్యార్థులకు అవసరమయ్యే టాయిలెట్స్ ముందుగా పూర్తి చేసి వాటికి వాటికి ట్యాప్ కనెక్షన్లు బిగించి రన్నింగ్ వాటర్ సదుపాయం కల్పించాలన్నారు. నిర్మాణ పనులను భవిష్యత్తు తరాలకు ఉపయోగపడేలా నాణ్యతతో నిర్మించాలన్నారు. అదే విధంగా మోడల్ స్కూల్స్ లో ఏర్పాటు చేసిన సోలార్ ఫలకలను గ్రిడ్ కు అనుసంధించాల్సిన పాఠశాలలు ఎన్ని ఉన్నాయనే సంబంధిత వివరాల నివేదికను ఇవ్వాలని ఎపిసిని కలెక్టర్ ఆదేశించారు.

## నంద్యాల జిల్లాలో అవయవ దానం చేసిన మొట్టమొదటి మహిళ సుజాత పార్థివ దేహానికి రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఘన నివాళులు

**రెడ్ క్రాస్ ప్రెసిడెంట్, జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా ఆదేశాల మేరకు ఈ కార్యక్రమంలో స్వచ్ఛందంగా పాల్గొని సహకరించి, నివాళులర్పించిన జిల్లా అధికారులు**




మన గళం నంద్యాల : నంద్యాల మండలంలోని గుంతనాల గ్రామానికి చెందిన బోప్ప నాగేంద్ర గౌడ్ కుమార్తె సుజాత గోస్పాడు మండలం తేల్లపూరి గ్రామంలో పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న సుజాత గత మూడు రోజుల క్రితం రోడ్డు ప్రమాదానికి గురై నంద్యాలలో ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బ్రెయిన్ డెడ్ కు గురయ్యారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులు తల్లిదండ్రులు నాగేంద్ర గౌడ్, శేషమ్మ, సోదరి, సోదరుడు విజయలక్ష్మి, నాగ సునీల్, రవి తదితరులు సుజాత కోరిక మేరకు అవయవ దానం చేయడానికి సంసిద్ధత వ్యక్తం చేస్తూ నంద్యాల రెడ్ క్రాస్ చైర్మన్ దస్తగిరిని సంప్రదించగా మెరుగైన సౌకర్యాల కోసం కర్నూలుకు పంపడం జరిగింది. శుక్రవారం ఉదయం కర్నూలు రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ కేజీ గోవింద్ రెడ్డి సహకారంతో, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ జీవన్ దాన్ ట్రస్ట్ వారి సూచన మేరకు కిమ్స్ హాస్పిటల్ లో సుజాత గారి దేహం నుండి రెండు కళ్ళు, రెండు కిడ్నీలు, గుండె, రెండు ఊపిరితిత్తులు సేకరించి అవసరమైన 6 మంది జీవితాలలో వెలుగులు నింపారు. పార్థివ దేహము కర్నూలు నుండి నంద్యాల బొమ్మలసత్రము చేరుకున్న వెంటనే పూలవర్షం కురిపించారు, జిల్లా అధికారులు, పోలీసు అధికారులు ప్రజా ప్రతినిధులు పలు సంఘాల నాయకులు నివాళులర్పించారు. పోలీస్ వాహనాలతో, ప్రోటోకాల్ వాహనాలతో స్వగ్రామము గుంతనాలకు పార్థివదేహాన్ని చేర్చడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి శివారెడ్డి, ఆర్డిఓ విశ్వనాథ్, జిల్లా డిఎస్పి మంద జావలి ఐపీఎస్, మంత్రి ఫరూక్ గారి కుమారుడు ఎన్.యం.డి ఫయాజ్, నంద్యాల అర్బన్, రూరల్ తాసిల్దారులు ప్రియదర్శిని, శ్రీనివాసులు, మూడో పట్టణ సీఐ కంబగిరి రాముడు, రెడ్ క్రాస్ చైర్మన్ దస్తగిరి పర్ల, కోశాధికారి నాగేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు ఉస్మాన్ భాష, రెడ్ క్రాస్ సీనియర్ నాయకులు నాగేశ్వర్రెడ్డి, మండల నాయకులు సోహెల్, మాస్టర్ స్కూల్ కరస్పాండెంట్ హలీమా, స్కూల్ సిబ్బంది విద్యార్థులు మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు. రెడ్ క్రాస్ చైర్మన్ దస్తగిరి పర్ల మాట్లాడుతూ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నంద్యాల జిల్లా ప్రెసిడెంట్ జిల్లా కలెక్టర్ గారి సహకారంతో జిల్లాలో మొట్టమొదట అవయవదానం చేసిన సుజాత గారికి ఘన నివాళులు అర్పించడానికి జిల్లా అధికారులు, పోలీస్ శాఖ అధికారులు,మీడియా వారు అద్భుతంగా సహకరించిందని వారందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. అవయవదానానికి సహకరించిన సుజాత కుటుంబ సభ్యులకు రెడ్ క్రాస్ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. సుజాత సోదరి విజయ మాట్లాడుతూ అవయదానం చేయాలని మా ఆకాంక్షను మా చెల్లి కోరికను రెడ్ క్రాస్ వారు అద్భుతంగా సహకరించి విజయవంతం చేశారని సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.

## సింగిల్ డెస్క్ పోర్టల్ దరఖాస్తులకు అనుమతులు మంజూరు చేయండి

**- ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించండి**
**- పరిశ్రమలకు వివిధ రాయితీల కింద16 యూనిట్ లకు రూ. 31.85 లక్షలు మంజూరు**
**- జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా**




మన గళం నంద్యాల : జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా పారిశ్రామిక మరియు ఎగుమతి ప్రమోషన్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ నిర్వహించారు. సమావేశంలో పరిశ్రమల శాఖ జిఎం జవహర్ బాబు, ఎల్డిఎం రవీందర్ కుమార్, ఎస్సీ, ఎస్టీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు రాజమహేంద్రనాథ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ఔత్సాహిక పారిశ్రామిక వేత్తల నుండి అందిన దరఖాస్తులకు త్వరితగతిన అనుమతులు మంజూరు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో గత త్రైమాస కాలంలో వివిధ పరిశ్రమల స్థాపనకు అనుమతులు కోరుతూ 65 దరఖాస్తులు అందగా సింగిల్ డిస్క్ విధానంలో ఆయా శాఖల ద్వారా 53 పరిశ్రమలకు అనుమతులు మంజూరు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. పరిశీలనలో ఉన్న 12 దరఖాస్తులను నిర్ణీత కాల వ్యవధిలోగా తగిన పరిష్కారం అందించాలని పర్యావరణ, ఫ్యాక్టరీస్ శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పరిశ్రమలకు అందజేయాల్సిన ప్రోత్సాహకాలకు సంబంధించి పెట్టుబడి రాయితీ, పావలా వడ్డీ విద్యుత్తు, సేల్ టాక్స్ తదితర రైతుల క్రింద జిల్లాలో ఉత్పాదన సేవా రంగంలోని 16 యూనిట్లకు 31.85 లక్షల విలువైన రాయితీ ప్రయోజనాలను కల్పిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లా స్థాయి నుండి పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో యువతకు పారిశ్రామిక పెట్టుబడులు, యూనిట్ల స్థాపణపై అవగాహన పెంపొందించాలన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ నారాయణరెడ్డి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఈఈ కిషోర్ రెడ్డి, రవాణాశాఖ అధికారి ఐశ్వర్య రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, వివిధ పరిశ్రమల అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు

# సాధించాలన్న తపన ఉంటే ఏదైనా సాధించవచ్చు ప్రతి ఒక్కరికి ఆత్మ విశ్వాసం చాలా ముఖ్యం : ఎం.పి బస్తిపాటి నాగరాజు

మన గళం కర్నూలు : సాధించాలన్న తపన మనలో ఉంటే ఏదైనా సాధించవచ్చని కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు అన్నారు.. నగరంలోని ఎస్.ఆర్ పేటలోని శ్రీలక్ష్మి స్కూల్ లో పినాక ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహిస్తున్న ఉచిత శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ఆత్మ విశ్వాసం చాలా ముఖ్యమన్నారు... తనకే ఎంపీ టికెట్ వస్తుందని ఆత్మ విశ్వాసం తో నమ్మి టికెట్ కోసం ప్రయత్నించానన్నారు.. ఎంపీ టికెట్ సాధించడంతో పాటు ఎంపీ గా గెలుపొందానన్నారు.. విద్యార్థులు కూడా ఎక్కడా ఆత్మ విశ్వాసం కోల్పోకుండా అన్ని రంగాల్లో మంచి ఫలితాలు సాధించాలాన్నారు...



# జిల్లా జైలు మరియు మహిళా జైలు తనిఖీ



మనగళం, కర్నూలు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి లీలా వెంకట శేషాద్రి శుక్రవారం పురుషుల కేంద్ర కారాగారము మరియు మహిళ కారాగారామును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జడ్జి జైలు ప్రిజన్ లీగల్ ఎయిడ్ క్లినిక్ ను తనిఖీ చేసి "జైలు ఖైదీలకు ప్రిజన్ లీగల్ ఎయిడ్ క్లినిక్స్" గురించి వివరించారు. ఇందులో ఒక అడ్వకేట్, ఒక ప్యారా లీగల్ వాలంటీర్ ఉంటారని, వారు ఖైదీలకు న్యాయ సహాయాలు అందిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా జైలు లలో ఉన్న ఖైదీలు సత్ప్రవర్తనతో శిక్షను పూర్తి చేయాలని కోరారు. ఖైధి లకు ఎవరికైనా న్యాయవాదులు లేకుంటే ఉచితంగా న్యాయవాదిని నియమిస్తామని తెలిపారు. 70 ఏళ్ళు వయస్సు పై బడిన ఖైధిలకు, అనారోగ్యంతో బాధ పడే వారికి ఉచిత న్యాయ సహాయం అందిస్తామని, త్వరగా బెయిల్ మంజూరు అయ్యేలా కృషి చేస్తామని తెలిపారు. ఖైధిలకు అందించే ఆహారాన్ని, రేషన్ ను వారి ఆరోగ్యం గురించి తీసుకుంటున్న చర్యలను పరిశీలించారు. ఖైధిలను కోర్ట్ వాయిదా లకు కచ్చితంగా హాజరు చెయ్యాలని ఆదేశించారు. ఏవైనా సమస్యలుంటే జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కర్నూలు వారిని సంప్రదించవచ్చును అన్నారు, లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100 పై ప్రచారం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జైలు అధికారులు, లాయర్ శివరాం తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ హైర్ బస్ కార్మికులకు వేతనాలు పెంచాలి



– సిఐటియు డిమాండ్

మనగళం, కర్నూలు : ఏపీఎస్ఆర్టీసీ లో పనిచేస్తున్న హెయిర్ బస్ కార్మికులకు వేతనాలు పెంచాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.డి.అంజిబాబు డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా ఆఫీస్ కార్మిక కర్షక భవన్ నందు యూనియన్ నాయకులు శ్రీనివాసులు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అంజి బాబు మాట్లాడుతూ గతంలో హైర్ బస్ కార్మికులతో యజమానులు చేసుకున్న ఒప్పందం గడువు ముగిసిందని కావున యాజమాన్యులు యూనియన్ తో చర్చలు జరిపి కొత్త ఒప్పందం చేసుకోవాలని కోరారు. హైర్ కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఉద్యోగులకు భద్రత లేకుండా పోయిందని అన్నారు. ఆగస్టు 15వ తేదీ నుండి ఉచిత మహిళా బస్సు ప్రవేశ పెడుతున్నట్లు ప్రభుత్వం ప్రకటించిందని, ఉచిత మహిళా బస్సు ప్రవేశపెడితే డ్రైవర్లకు పని భారం పెరుగుతుందని అన్నారు అదనంగా జీతాలు పెంచవలసిన అవసరం ఏర్పడుతుందన్నారు. గతంలో ప్రయాణిస్తున్న కాలం కంటే అదనంగా కొంత ఓవర్ టైం చేయవలసి వస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో యూనియన్ సీనియర్ నాయకులు సుబ్బయ్య గౌడు, యూనియన్ జిల్లా నాయకులు శ్రీనివాసులు, రాంబాబు, నాగేంద్ర, మద్దిలేటి, సుంకన్న, శ్రీకాంత్, రాఘవేంద్ర, సాయిబాబా, షేక్షావలి, లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

# సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యత

– నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా



మనగళం, నంద్యాల :పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారం కొరకు ఈ రోజు నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా జిల్లా పోలీసు కార్యాలయం లో పోలీసు గ్రీవియన్స్ డే నిర్వహించారు. జిల్లాలో వివిధ పోలీసు స్టేషన్లు ఆయా విభాగాలలో విధులు నిర్వర్తిస్తున్న 13 మంది పోలీసు సిబ్బంది వారి ట్రాన్స్ఫర్, మెడికల్ గ్రౌండ్స్, రిక్వెస్ట్ బదిలీల గురించి జిల్లా ఎస్పీకి స్వయంగా విన్నవించుకున్నారు. జిల్లా ఎస్పీ గారు సిబ్బంది సమస్యలను విని, వారి సమస్యలకు తగిన పరిష్కారం చూపుతామని సిబ్బందికి భరోసా కల్పించారు. పోలీస్ సిబ్బంది సంక్షేమానికి తగిన ప్రాధాన్యత ఇస్తూ సిబ్బంది సమస్యల పరిష్కరానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, శుక్రవారం నిర్వహించే పోలీస్ వెల్ఫేర్ డే కార్యక్రమంలో సిబ్బంది వారి సమస్యలను నిర్భయంగా తెలియజేసుకోవచ్చని జిల్లా ఎస్పీ తెలిపారు. విధినిర్వహణలో సిబ్బంది ఇబ్బందులు పడకుండా వారి సమస్యల తొలగించి ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా చెయ్యటమే లక్ష్యమని ఎస్పీ తెలిపారు

# బక్రీద్ పండుగ ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి ఫరూక్



మనగళం, నంద్యాల :రాష్ట్రవ్యాప్తంగా నేడు బక్రీద్ పర్వదినాన్ని ముస్లిం సోదరులు ఆనందోత్సాహాలతో జరుపుకోనున్నారు. ఈ సందర్భంగా నంద్యాల భీమవరం రోడ్డులోని ఆల్ ఫురఖాన్ ఈద్గా వద్ద జరుగుతున్న ఏర్పాట్లను రాష్ట్ర న్యాయ మరియు మైనారిటీ సంక్షేమ మంత్రి నస్యాం మహమ్మద్ ఫరూక్ ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈద్ నమాజ్ కోసం పెద్ద సంఖ్యలో ముస్లింలు ఈద్ కు చేరుకొనున్న నేపథ్యంలో, వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని విభాగాల సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ట్రాఫిక్ నిర్వహణ, శుభ్రత, తాగునీటి సౌకర్యం వంటి అంశాల్లో ఎటువంటి లోపం లేకుండా చూడాలని ఈద్గా కమిటీతో పాటు సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ బక్రీద్ పర్వదినం శాంతి,త్యాగానికి ప్రతీక. ఈ పర్వదినాన్ని అందరూ సోదరభావంతో జరుపుకోవాలని కోరుకుంటున్నాను. రాష్ట్ర ప్రజలందరికీ హృదయపూర్వక ఈద్ శుభాకాంక్షలు. ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, రాష్ట్రం అభివృద్ధి మరియు ఐక్యత వైపు పయనించాలని మనసారా ఆకాంక్షిస్తున్నానని తెలిపారు.

# కోడుమూరులో ఏడుగురు మట్కా బీటర్లు అరెస్ట్ 230000 నగదు సీజ్

మన గళం కోడుమూరు: కర్నూల్ ఎస్పీ గారు మరియు కర్నూల్ డి.ఎస్.పి గారి ఆదేశాల మేరకు కోడుమూరు పోలీస్ స్టేషన్ సీఐ తబ్రేజ్ ఉత్తర్వులు మేరకు కోడుమూరు ఎస్సై డివై స్వామి మరియు వారి సిబ్బంది 06-06- 2025 వ తేదీన మధ్యాహ్నం మూడు గంటలకు టౌన్ లోని పత్తికొండ రోడ్డులో గల 90 ఎం.ఎల్ డాబా పక్కన గల కాళీ స్థలంలో బోయ వీర రాజు నాయుడు 34 సంవత్సరాలు మరియు భోగి రెడ్డి రాజు 32 సంవత్సరాలు లింగ బలిజ విజయకుమార్ 48 సంవత్సరాలు బోయ దివాకర్ 55 సంవత్సరాలు కల్లపారి నాగేష్ 60 సంవత్సరాలు లింగ బలిజ గీత 46 సంవత్సరాలు పై ఆరు మంది మట్కా మీటర్లను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి రెండు లక్షల ముప్పై వేల రూపాయలు నగదు 16 మట్కా చీటీ స్వాధీనం చేసుకున్నారు లో పోలీస్ సిబ్బంది అయినా ఏఎస్ఐ శంకర్ నాయక్, హెడ్ కానిస్టేబుల్ మద్దేశ్వర్, మహబూబ్ బాషా, మురారి, జగదీష్ విజయ్ కుమార్ భాస్కర్, ఓంకార్ ,హెూంగార్డ్ సమక్షంలో నిందితులను అదుపులోకి తీసుకున్నారు



శనివారం
07 - 06 - 2025
మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక



# 5 సినిమాలు చేస్తే రెండే హిట్స్.. సోషల్ మీడియా సెన్సేషన్ ఈ చిన్నది..

మన గళం చాలా మంది హీరోయిన్స్‌కు అందం అభినయం ఉన్నా.. అదృష్టం లేక రాణించలేకపోతోన్న ముద్దుగుమ్మలు చాలా మంది ఉన్నారు. కొంతమంది ఇండస్ట్రీలో సక్సెస్ కాలేక సినిమాలకు దూరం అయ్యారు. కొంతమంది మాత్రం ఇప్పటికీ ప్రయత్నాలు చేస్తున్నారు. పైన కనిపిస్తున్న ముద్దుగుమ్మ కూడా అంతే చేసింది తక్కువ సినిమాలే కానీ కుర్రాళ్లను విపరీతంగా ఆకట్టుకుంది. తన అందంతో కుర్రకారు మతిపోగొట్టింది. మొదటి సినిమాతో సూపర్ హిట్ అందుకున్న ఈ చిన్నది.. ఇప్పుడు సక్సెస్ కోసం గట్టిగానే ప్రయత్నిస్తోంది. మొదట్లో పద్దతిగా కనిపించిన ఈ అమ్మడు.. ఇప్పుడు గ్లామర్ గేట్లు ఎత్తేసింది. ఈ బ్యూటీ అందాలు తట్టుకోవడం కష్టమే మరి. ఇంతకూ ఆమె ఎవరో కనిపెట్టారా.? పై ఫొటోలో మొఖం దాచేసుకున్న ఆ బ్యూటీ ఎవరో కాదు.. హైదరాబాదీ అమ్మాయి ఫరియా అబ్దుల్లా.. 2021లో తెలుగులో వచ్చిన జాతిరత్నాలు సినిమా ద్వారా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది ఈ పొడుగుకాళ్ల సుందరి. సినిమాల్లోకి రాకముందు మోడలింగ్, థియేటర్ ఆర్టిస్ట్‌గా, యూట్యూబర్‌గా పలు వీడియోలు చేసింది. అలాగే ఓ వెబ్ సిరీస్ లోనూ నటించింది. అఖిల్ హీరోగా నటించిన మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్‌లర్ సినిమాలో చిన్న పాత్ర చేసింది. అలాగే నాగార్జున, నాగ చైతన్య బంగార్రాజు సినిమాలో స్పెషల్ సాంగ్ చేసింది. ఆ హీరోయిన్ అంటే నాకు పిచ్చి.. ఆమెతో నటించాలని ఉంది.. ఆతర్వాత లైక్ షేర్ అండ్ సబ్‌స్క్రైబ్. రవితేజ రావణాసుర, రీసెంట్ గా అల్లరి నరేష్ హీరోగా నటించిన ఆ ఒక్కటీ అడక్కు సినిమాలు చేసింది. కానీ ఈ సినిమాలు ఫరియా అబ్దుల్లా సక్సెస్ తెచ్చిపెట్టలేదు. ఇక ఇప్పుడు మత్తు వదలరా 2 సినిమాలో నటించింది. ఈ సినిమాలో ఫరియా అబ్దుల్లా గ్లామరస్ గా కనిపించి మెప్పించింది. ఈ సినిమాతో సెకండ్ హిట్ అందుకుంది. ఇక సోషల్ మీడియాలో ఈ బ్యూటీ ఓ రేంజ్ లో అందాలు ఆరబోస్తూ ఆకట్టుకుంటుంది. ఈ మధ్యకాలంలో తన అందాలతో ఆకట్టుకుంటోంది ఈ బ్యూటీ. హాట్ హాట్ ఫొటోలతో సోషల్ మీడియాలో హీట్ పుట్టిస్తోంది ఈ అమ్మడు.

# నువ్వు నిజంగా లక్కీవయ్యా దుల్కర్



మన గళం తండ్రి మమ్ముట్టిలా వేగంగా సినిమాలు చేయకపోయినా ఎంపిక విషయంలో చాలా జాగ్రత్తగా ఉంటున్న దుల్కర్ సల్మాన్ దానికి తగ్గట్టే గొప్ప ఫలితాలు అందుకుంటున్నాడు. తెలుగులో చేసిన మహానటి, సీతారామం, లక్కీ భాస్కర్ లే అందుకు ఉదాహరణగా చెప్పొచ్చు. ప్రస్తుతం దగ్గుబాటి రానా నిర్మాణంలో ఉన్న కాంతా మీద ఇన్ సైడ్ టాక్స్ చాలా పాజిటివ్ గా ఉన్నాయి. అయితే హఠాత్తుగా దుల్కర్ ని లక్కీ అనేందుకు కారణాలున్నాయి. ఇవాళ విడుదలైన థగ్ లైఫ్ మీద ఎలాంటి టాక్ నడుస్తోందో చూస్తున్నాం. డివైడ్ వచ్చినా ఏదో అనుకోవచ్చు కానీ అత్యధిక శాతం స్పందనలు ప్రతికూలంగా ఉన్నాయి. స్క్రిప్ట్ రాసుకున్న స్టేజిలో శింబు కన్నా ముందు మణిరత్నం ఎంచుకున్న ఆర్టిస్ట్ దుల్కర్ సల్మానే. అప్పట్లో మీడియా అనౌన్స్ మెంట్ కూడా ఇచ్చారు. అదే సమయంలో లక్కీ భాస్కర్ ఒప్పుకున్న దుల్కర్ థగ్ లైఫ్ కు సరిపడా డేట్లు ఇవ్వలేని నిస్సహాయతతో నో చెప్పేసాడు. కానీ మల్లువుడ్ టాక్ ప్రకారం ఆ పాత్రలో బలం లేదని తెలిసే తప్పుకున్నాడని అంటారు. ఎలాగూ మణిరత్నం డైరెక్షన్లో నటించే అదృష్టం ఓకే బంగారంతో తీరిపోయింది కాబట్టి మళ్ళీ నెరవేర్చుకునే ఉద్దేశం లేదు. దీంతో అన్ని కోణాల్లో అలోచించి థగ్ లైఫ్ ని దుల్కర్ సల్మాన్ స్కిప్ కొట్టడం చాలా మంచిదయ్యిందని ఫ్యాన్స్ ఫీలవుతున్నారు. ఎందుకంటే శింబు క్యారెక్టర్ ని తీర్చిదిద్దిన విధానం ఏ మాత్రం పండలేదు సరికదా దానికిచ్చిన నెగటివ్ ట్విస్ట్ తెరమీద పేలలేదు. పైగా హీరోయిన్ లేకుండా త్రిష పాత్రతో ముడిపెట్టడం ఫ్యామిలీ ప్రేక్షకులు ఏ మాత్రం జీర్ణించుకునేలా లేదు. ఒకవేళ చేసి ఉంటే దీని వల్ల దుల్కర్ కు వచ్చే నష్టమే తప్ప లాభం లేదు. అందుకే స్మూత్ గా మిస్ చేసుకున్నాడు.

# సింగిల్ షెడ్యూల్లో స్టార్ హీరో సినిమా?



మన గళం ఈ రోజుల్లో చిన్న సినిమాలకు సైతం వర్కింగ్ డేస్ పెరిగిపోతున్నాయి. ఇక కొంచెం స్టార్ ఇమేజ్ ఉన్న హీరో సినిమా అంటే చాలు.. నెలలు నెలలు తీస్తూ పోతారు. పెద్ద సినిమా సంగతైతే చెప్పాల్సిన పని లేదు. సంవత్సరాలు గడిచిపోతాయి. తీరా చూస్తే అంత గొప్ప ఔట్ పుట్ ఏమీ కనిపించదు. సినిమాను వేగంగా పూర్తి చేస్తే బడ్జెట్లు ఎలా నియంత్రణలో ఉంటాయి, సినిమా క్లిక్ అయితే ఎంత మంచి లాభాలు వస్తాయన్నది 'సంక్రాంతికి వస్తున్నాం' లాంటి చిత్రాలు ఉదాహరణ. ఇప్పుడు రవితేజ కొత్త చిత్రానికి ఇదే సూత్రాన్ని పాటించబోతున్నట్లు సమాచారం. నేను శైలజ, చిత్రలహరి లాంటి హిట్ మూవీస్ తీసి.. మధ్యలో కొంచెం డౌన్ అయిన కిషోర్ తిరుమల ఈ చిత్రాన్ని రూపొందించబోతున్నాడు. ఏ హడావుడి లేకుండా ఉన్నట్లుండి ఈ చిత్రాన్ని ప్రకటించారు. నేరుగా సంక్రాంతి రిలీజ్ అని పోస్టర్ మీద వేసేశారు కూడా. అనౌన్స్ చేసిన ఏడు నెలల్లో సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు. ఈ నెల 12న రెగ్యులర్ షూటింగ్ కూడా మొదలు కాబోతోంది. ఈ సినిమాను ఒకప్పటి స్టయిల్లో సింగిల్ షెడ్యూల్లో పూర్తి చేయడానికి చిత్ర బృందం పక్కా ప్లాన్‌తో రంగంలోకి దిగుతోందట. జులై నెల చివరికల్లా టాకీ పార్ట్ మొత్తం పూర్తి చేసేలా టైట్ షెడ్యూల్స్ మధ్య పని చేయబోతున్నారు. స్క్రిప్టు పకడ్బందీగా రెడీ కావడం.. షూటింగ్ షెడ్యూళ్లు కూడా పక్కాగా ప్లాన్ చేయడంతో అనుకున్నట్లే షూట్ పూర్తి చేస్తామని చిత్ర బృందం ధీమాగా ఉంది. రవితేజ ఈ సినిమా కోసం బల్క్ డేట్లు ఇచ్చేశాడట.

# సూర్యని వెనకేసిన నాని ఆధిపత్యం





మన గళం థియేటర్ రన్ పూర్తయ్యాక స్టార్ హీరోల సినిమాలకు ఓటిటి వ్యూస్ కూడా వాళ్ళ ప్రామాణికతకు కొలమానంగా మారుతున్నాయి. హిట్టు ఫ్లాపుతో సంబంధం లేకుండా డిజిటల్ ఆడియన్స్ ని ఎంత మేరకు ఆకట్టుకుంటున్నారనే అంశాన్ని సదరు కంపెనీలు సీరియస్ గా పరిశీలిస్తున్నాయి. దీన్ని బట్టే తర్వాత కొనబోయే వాళ్ళ సినిమాలకు ఎంత రేట్ పెంచవచ్చో నిర్ణయించుకుంటున్నాయి. నాని ఈ విషయంలో విజయం సాధిస్తున్నాడు. చావాను మించిపోయేలా కోర్ట్ నెట్ ఫ్లిక్స్ లో అనూహ్య ఫలితాలు నమోదు చేయడం ఇండస్ట్రీ వర్గాలను ఆశ్చర్యపరిచింది. రెండు మూడు వారాల పాటు ఈ ట్రెండ్ కొనసాగింది. తాజాగా హిట్ 3 ది థర్డ్ కేస్ తో అలాంటి ఫీట్ మరోసారి నమోదు చేస్తున్నాడు. ఇటీవలే స్ట్రీమింగ్ కు వచ్చిన హిట్ 3 వారం తిరక్కుండానే 4.2 మిలియన్ల వ్యూస్ తో దూసుకుపోతుండగా దాని కన్నా జస్ట్ ఒక్క రోజు ముందు వచ్చిన రెట్రో 2.5 మిలియన్ల వ్యూస్ తో వెనుకబడింది. సక్సెస్ అయిన మూవీకి డిజాస్టర్ తో పోలికేంటని అనవచ్చు. ఇక్కడ గమనించాల్సింది ఏంటంటే ఓటిటిలో ఈ పోలికలు సహజం. అన్ని భాషల్లో సూపర్ ఫ్లాప్ గా నిలిచిన అజిత్ విడాముయర్చి ఇదే ప్లాట్ ఫార్మ్ లో ఎక్కువ శాతం చూశారు. ఆ మాటకొస్తే సల్మాన్ ఖాన్ సికందర్ ఇప్పుడు హిట్ 3 ది థర్డ్ కేస్ కన్నా ఒక ర్యాంక్ ముందు ఉంది. సో నాని ఓటిటి మార్కెట్ లో ఎంత బలమైన బ్రాండ్ సృష్టించుకుంటున్నాడో దీన్ని బట్టి అర్థం చేసుకోవచ్చు. అయితే ఇక్కడో నెగటివ్ పాయింట్ కూడా చెప్పుకోవాలి. హిట్ 3 వ్యూస్ బాగున్నాయి కానీ ఆశించిన స్థాయిలో ఇంకా అద్భుతాలు చేయడం లేదు. ఏ సర్టిఫికెట్ వల్ల థియేటర్ లో మిస్సైన వాళ్ళు డిజిటల్ లో భారీగా చూస్తారని నెట్ ఫ్లిక్స్ ఆశిస్తోంది.

# ఆర్సీబీకి షాకుల మీద షాకులు..
# తొక్కిసలాట కేసులో విరాట్ కోహ్లీ ఫ్రెండ్ అరెస్ట్..



మన గళం 11 మందిని బలి తీసుకున్న =జదీ విజయోత్సవ సంబరాల వ్యవహారం– కర్నాటక ప్రభుత్వాన్ని షేక్ చేస్తోంది. నిన్న బెంగళూరు సీపీతోపాటు మొత్తం ముగ్గురు సీనియర్ అధికారులపై వేటు వేసిన ప్రభుత్వం, ఎవ్వరినీ వదిలేది లేదని అంటోంది. అటు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ప్రతినిధిని కూడా. బెంగళూరు చిన్నస్వామి స్టేడియం తొక్కిసలాట కేసులో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(=జదీ) ఫ్రాంచైజీకి ఇబ్బందులు మొదలయ్యాయి. ఈ కేసులో ఆర్సీబీ మార్కెటింగ్ హెడ్ నిఖిల్ సొసాలే అరెస్ట్ అయ్యారు. విక్టరీ పరేడ్‌కు సంబంధించి నిఖిల్ అనధికారికంగా ప్రమోషన్స్ చేశారని, అనుమతి లేకుండా వేడుకలు నిర్వహించారని పోలీసులు ఆరోపిస్తున్నారు. ముంబైకి వెళుతుండగా బెంగళూరు కెంపెగౌడ ఎయిర్‌పోర్ట్‌లో నిఖిల్‌ను కర్ణాటక పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిఖిల్‌తో పాటు ఐచీూ సిబ్బంది సునీల్ మాథ్యూ, కిరణ్, మరో వ్యక్తిని కూడా అరెస్ట్ చేశారు. కబ్బన్‌పార్క్ పోలీస్ స్టేషన్‌లో నలుగురిపై ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. అటు ఆర్సీబీ విజయోత్సవ వేడుక నిర్వాహకులు, కర్ణాటక క్రికెట్ అసోసియేషన్ సెక్రటరీ శంకర్, ట్రెజరర్ జైరామ్ పరారీలో ఉండగా.. వారి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. కాగా, =జదీ విజయోత్సవ పరేడ్‌లో జరిగిన తొక్కిసలాటలో 11 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. ఆర్సీబీ ప్రమోషనల్ బ్రాండింగ్‌లో నిఖిల్ కీలక పాత్ర వ్యవహరిస్తున్నాడు. నివేదికల ప్రకారం.. 2008 నుంచి నిఖిల్ ఆర్సీబీతో ఉన్నాడు. ఐపీఎల్ 2025లో ఆర్సీబీ ఆడిన ప్రతీ మ్యాచ్‌లోనూ అనుష్క శర్మతో పాటు కనిపించిన ఓ మహిళ మీకు గుర్తుందా.? ఆమె మరెవరో కాదు.. నిఖిల్ సొసాలే భార్య మాళవిక నాయక్. నిఖిల్‌లాగే.. ఆమె వ్యాపార అభివృద్ధిలో పాత్ర పోషించడమే కాకుండా.. వ్యాపార భాగస్వామిగా కీ రోల్‌లో ఉన్నారు. విరాట్ కోహ్లీ, అనుష్క శర్మ, నిఖిల్, మాళవికల మధ్య సన్నిహిత సంబంధం ఉంది. బెంగళూరు తొక్కిసలాట కేసు విషయంలో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య సీరియస్‌గా ఉన్నారు. దీనికి బాధ్యులైనవారు ఎవరైనా విడిచిపెట్టేది లేదని క్లారిటీ ఇచ్చారు. అందులో భాగంగానే ఆయన స్టేట్ పోలీస్ కమిషనర్ సహా పలువురు అధికారులను సస్పెండ్ చేశారు.

# ఆ బ్యాట్స్ మెన్ అనుభవం టీమిండియాకు ఉపయోగం



మన గళం ఇంగ్లాండ్‌తో టీమిండియా టెస్టు మ్యాచ్‌లు ఆడనున్న నేపథ్యంలో కరుణ్ నాయర్ పునరాగమనంపై భారత జట్టు కోచ్ గౌతమ్ గంభీర్ స్పందించారు. దేశవాళీలో అద్భుత ప్రదర్శన చేసి టీమిండియాలోకి వచ్చారని ప్రశంసించారు. ఇంగ్లాండ్ టూర్‌లో కరుణ్ అనుభవం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఇంగ్లాండ్ కౌంటీ క్రికెట్ ఆడడంతో ఇక్కడి పరిస్థితులపై కరుణ్‌కు మంచి అవగాహన ఉందని, ఈ టూర్‌లో అతడు కీలకం కానున్నాడని కొనియాడారు. కరుణ్ నాయర్ అనుభవం టీమీండియాలో ఎంతో మేలు చేస్తుందని స్పష్టం చేశారు. 2017లో టీమిండియా తరుపున అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడాడని, మళ్లీ ఇప్పుడు జట్టులోకి వచ్చారని పేర్కొన్నారు. యువ క్రికెటర్లకు ఒకటే చెబుతున్నానని, అత్యున్నత ప్రదర్శన చేస్తే జట్టులోకి వస్తారని, టీమిండియా తలుపులు తెరిచి ఉంటాయని గంభీర్ వివరించారు. ఒకటి రెండు మ్యాచ్‌లు చూసి తాము అభిప్రాయానికి రావడంలేదని, నిలకడగా పరుగులు సాధిస్తేనే జాతీయ జట్టులో చోటు దక్కుతుందన్నారు. రంజీ ట్రోఫీలో 863 పరుగులు, విజయ్ హజారే ట్రోఫీలోనే 779 పరుగులు, సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో 255 పరుగులు చేసి మంచి ఫామ్‌లో ఉన్నారు. మూడు ట్రోఫీల్లో తొమ్మిది సెంచరీలు, ఆరు హాఫ్ సెంచరీలు చేసి మంచి ఫామ్ లో ఉన్నాడు.

# ఫైనల్లో సబలెంక, గాఫ్



మన గళం ఫ్రెంచ్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టోర్నమెంట్‌లో టాప్ సీడ్ అరిన సబలెంక (బెలారస్), రెండో సీడ్ కొకొ గాఫ్ (అమెరికా) ఫైనల్‌కు చేరుకున్నారు. గురువారం జరిగిన మహిళల సింగిల్స్ తొలి సెమీ ఫైనల్లో సబలెంక 76, 46, 60తో డిఫెండింగ్ ఛాంపియన్, ఐదో సీడ్ ఇగా స్వియాటెక్ (పోలండ్)ను ఓడించింది. తొ లి రెండు సెట్లలో పోరాటం ఆసక్తిగా సాగింది. ఆరంభ సెట్‌లో ఇటు సబలెంక అటు స్వియాటెక్ సర్వం ఒడ్డి పోరాడారు. ప్రతి పాయింట్ కోసం ఇద్దరు తీవ్రంగా శ్రమించారు. దీంతో పోరులో ఉత్కంఠ తప్పలేదు. సబలెంక, ఇగా తమ మార్క్ షాట్లతో ముందుకు సాగారు. ఎవరి సర్వీస్‌ను వారు కాపాడుకుంటూ ముందుకు సాగారు. వీరి ఆట అభిమానులను కనువిందు చేసింది. ఆసక్తికరంగా సాగిన సెట్ ట్రైబ్రేకర్ వరకు వెళ్లింది. ఇందులో చివరి వరకు ఆధిక్యాన్ని కాపాడుకోవడంలో సఫలమైన సబలెంక సెట్‌ను దక్కించుకుంది. రెండో సెట్‌లో కూడా హెూరాహెూరీ పోరు సాగింది. ఈసారి కూడా ఇద్దరు ప్రతి పాయింట్ కోసం సర్వం ఒడ్డారు. కానీ ఈసారి స్వియాటెక్ పైచేయి సాధించింది. తన మార్క్ ఆటతో అలరించిన ఇగా ప్రత్యర్థి సబలెంక జోరుకు బ్రేక్ వేసింది. ఇదే క్రమంలో సెట్‌ను గెలిచి స్కోరును 11తో సమం చేసింది. కానీ ఫలితాన్ని తేల్చే మూడో, చివరి సెట్‌లో సబలెంక ఆకాశమే హద్దుగా చెలరేగి పోయింది. దూకుడైన ఆటతో ఇగాను హడలెత్తించింది. శివమెత్తినట్టు ఆడిన సబలెంక ప్రత్యర్థిక ఒక్క గేమ్ కూడా గెలిచే అవకాశం ఇవ్వలేదు. అలవోకగా సెట్‌తో పాటు మ్యాచ్‌ను గెలిచి ఫైనల్‌కు దూసుకెళ్లింది. మరో సెమీ ఫైనల్లో గాఫ్ విజయం సాధించింది. ఫ్రాన్స్ క్రీడాకారిణి లూయిస్ బైసన్‌తో జరిగిన పోరులో గాఫ్ 61, 62తో జయకేతనం ఎగుర వేసింది. ఆరంభం నుంచే దూకుడుగా ఆడిన గాఫ్ అలవోక విజయాన్ని అందుకుంది.

# ఇంగ్లండ్ సిరీస్ సవాల్ వంటిదే..




మన గళం ఇంగ్లండ్‌తో జ రిగే ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ తమకు సవాల్ వంటిదేనని టీమిండి యా కెప్టెన్ శుభ్‌మన్ గి ల్ పేర్కొన్నాడు. ఇంగ్లం డ్ పర్యటనకు బయలుదేరి వెళ్లేముందు గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ప్రధాన కోచ్ గౌతం గంభీర్‌తో కలిసి గిల్ పాల్గొన్నాడు. ఈ సందర్భంగా త న వ్యూహాల గురించి వెల్లడించాడు. ఇంగ్లండ్ వంటి బలమైన జట్టును వారి సొంత గడ్డపై ఎదుర్కొవడం అనుకున్నంత తేలి కేం కాదన్నాడు. ఇది కెప్టెన్‌గా తనకు తొలి టెస్టు సిరీస్ కావడంతో కాస్త ఒత్తిడి ఉండడం సహాజమేనన్నాడు. భారత్ వంటి జట్టుకు సారథ్యం వహించడం చాలా కష్టంతో కూడుకున్న అంశమన్నాడు. అయితే తనపై ఎంతో నమ్మకంతో అప్పగించి న సారథ్య బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించేందుకు సర్వం ఒడ్డుతానని స్పష్టం చేశాడు. సీనియర్లు విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ, రవిచంద్రన్ అశ్విన్, షమిలు లేకుండా సిరీస్‌లో బరిలో కి దిగుతున్నామని, ఇది అత్యంత క్లిష్టమైన అంశమన్నాడు. ఇ క జట్టును ఏకతాటిపై తెచ్చి ముందుకు సాగుతానన్నాడు. సీనియర్, జూనియర్ అనే తేడా లేకుండా ప్రతి క్రికెటర్‌తో స్నే హంగా ఉంటూ వారి సలహాలు, సూచనలు తీసుకుంటానన్నా డు. ఆటగాళ్లు ఎలాంటిఒత్తిడి లేకుండా ఆడేందుకు పూర్తి స్వే చ్ఛ ఇస్తానని తెలిపాడు. కోచ్ గౌతం గంభీర్ మాట్లాడుతూ క రుణ్ నాయర్ వంటి ఆటగాడు జట్టులో చేరడం ఆనందంగా ఉందన్నాడు. దేశవాళీ క్రికెట్‌లో అద్భుతంగా రాణించిన నా యర్ ఇంగ్లండ్ గడ్డపై కూడా మెరుపులు మెరిపిస్తాడనే నమ్మకం తనకుందన్నాడు. ఇక శ్రేయస్ అయ్యర్‌కు చోటు దక్కలేదంటే దానికి అతని ఫామే కారణమన్నాడు. ఫామ్‌లో ఉన్న ఆ టగాళ్లకు జట్టులో చోటు ఎప్పుడూ ఉంటుందన్నాడు. అయ్యర్ విషయంలో తన పాత్ర ఏమీ లేదని గంభీర్ వివరించాడు.

# తొక్కిసలాట ఘటనలో బాధితులకు ఆర్‌సిబి అండ



మన గళం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు టీమ్ విజయోత్సవాల సందర్భంగా చి న్నస్వామి స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాటలో 11 మం ది మృత్యువాత పడిన సంగతి తెలిసిందే. ఈ సంఘటన దేశా న్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. దీనిపై భారత రాష్ట్రపతి, ప్రధా న మంత్రితో సహా పలువురు ప్రముఖులు మృతుల కుటుం బ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. కర్ణాటక ప్రభుత్వం తరపున సంఘటనలో మృతి చెందిన వారి కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున ఆర్థిక సహాయం ప్రకటించారు. తాజాగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సిబి) యాజమాన్యం కూడా బాధితుల కుటుంబాలకు తనవంతు చేయూత అందించేందుకు ముందుకు వచ్చింది. తొక్కిసలాటలో మృతి చెందిన ఒక్కో కుటుంబానికి రూ.10 లక్షల చొప్పున పరిహారం అందిస్తామని ఆర్‌సిబి యాజమాన్యం గురువారం ఒక ప్రకటనలో వెల్లడించింది. అంతేగాక గాకుండా ఘటనలో గాయపడిన వారి చికిత్స కోసం ఆర్‌సిబి కేర్స్ పేరిట నిధులు సేకరించాలని యాజమాన్యం నిర్ణయించింది. ఈ మేరకు ఆర్‌సిబి ఒక ప్రకటనను విడుదల చేసింది. తొక్కిసలాట వార్త తెలిసి తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యాం. ఇది చాలా విషాధకర ఘటన. ఇలాంటి సంఘటన జరుగుతుందని కలలో కూడా ఊహించలేక పోయాం. దుర్ఘటనలో పలువురు మృతి చెందడం తమను ఎంతో కలచి వేసింది. మృతుల కుటుంబాలకు సానుభూతిని తెలియజేస్తున్నాం. బాధిత కుటుంబాలకు ఆర్‌సిబి అండగా ఉంటుంది. మీడియాలో వచ్చిన కథనాలతో మాకు ఘటన గురించి తెలిసిందే. సంఘటన విషయం తెలియగానే తామంతా షాక్‌లోని వెళ్లిపోయాం. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని తాము కోరుకుంటున్నామని ఆర్‌సిబి యాజమాన్యం తన ప్రకటనలో పేర్కొంది. మరోవైపు ఈ ఘటనపై ఆర్‌సిబి స్టార్ ఆటగాడు విరాట్ కోహ్లి కూడా తీవ్ర విచారం వ్యక్తం చేశాడు. అభిమానులు పెద్ద సంఖ్యలో స్టేడియానికి తరలిరావడంతో ఈ విషాధ ఘటన చేసుకుందన్నాడు. ఇది తనను ఎంతో మనోవేదనకు గురి చేసిందని పేర్కొన్నాడు.

Editor, Printed, Published and Owned by S. T. KHALEEL BASHA. H.NO. 46-156-E2, BUDHAVAR PETA, KURNOOL DIST. A.P. - 518004.
PRINTED AT G.K PUBLICATIONS, BANDIMETTA STREET, KURNOOL DIST. AP- 518004, RNI : APTEL/ 2017/74310